జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :243 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



## యూపీఐ పై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్టంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

## కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు వేదిక కాకూడదు




- కోచింగ్ కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలను సహించబోం
- అభ్యర్థులను రాజకీయ ఆందోళనలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- కోచింగ్ కేంద్రాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు
- నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలి
- ముఖ్యంగా జీవో నెంబరు 9లోని నిబంధనలకు అనుగుణంగానే సంస్థల నిర్వహణ ఉండాలి

**అమరావతి**

పోటీ పరీక్షల కోచింగ్ ముసుగులో రాజకీయ ఆటలు సాగితే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు కోచింగ్ కేంద్రాలు అడ్డాగా మారొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టపరంగా కొరడా ఝుళిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమీక్ష నిర్వహించిన సీఎం కోచింగ్ కేంద్రాల కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అభ్యర్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న వ్యవహారంపై అధికారులు సీఎంకు వివరించారు. పరీక్షల కోసం శిక్షణ పొందాల్సిన యువతను రాజకీయ కార్యక్రమాల్లోకి లాగడం - మిగతా3లో



## పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



## మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ.2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గరన్న రాహుల్




## ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై ఈసీ ఫోకస్

- ఈ నెల 22న వార్డుల వారీగా ఓటర్ల జాబితా
- రాష్ట్రంలో 12 నగరపాలికలు, 29 పురపాలికల్లో ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ కసరత్తు పూర్తి
- ఈ మేరకు 2 ప్రత్యేక నోటిఫికేషన్లపై ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా సంతకాలు
- పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

## శ్రీవారిసేవలో సీఎం చంద్రబాబు

- తిరుమలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు
- తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి సీఎం చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు
- కుటుంబసభ్యులతో కలిసి ఆయన తిరుమలకు తరలివచ్చారు
- సీఎం హోదాలో 16వ సారి ఆయన తిరుమలేశుడికి పట్టువస్త్రాలు సమర్పించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచి, అభివృద్ధిలో ముందుండేలా స్వామివారు ఆశీస్సులు అందించాలి
- శ్రీవారి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**అమరావతి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ సాయంత్రం 6.21 గంటల నుంచి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళ వాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, - మిగతా3లో



## మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ కన్నుమూశారు
- విశాఖలో నేడు గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు
- జగన్ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.



## పాలకొల్లు రెల్లిపేటలో 62 అడుగుల మట్టి గణపతి విగ్రహం.

**ప్రారంభించి పూజలు జరిపిన మంత్రి నిమ్మల రామానాయుడు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 15.** పాలకొల్లు రెల్లి పేటలో స్థానిక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన 62 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించి పూజలు జరిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షింస్తున్నామన్నారు.ప్రజల జీవితాల్లో విఘ్నాలు తొలగి ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని మంత్రి నిమ్మల కోరారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే మేలు. భక్తి, శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలన్నారు.సమాజంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందించే పండుగ వినాయక చవితి. అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలుత కమిటీ సభ్యులు స్థానిక మహిళలు మంత్రి రామానాయుడుని ఘనంగా స్వాగతించారు.

## రామిరెడ్డిపల్లెలో ఇష్టారాజ్యంగా మట్టి తరలింపు ఆపాలి

**జనావాసాల మధ్య భారీ టిప్పర్లతో మట్టి తరలిస్తున్నా అధికారులు ఎందుకు మౌనం?**

**సంజామల రైతు సంఘం మండల కన్వీనర్ అబ్రహం**



**బనగానపల్లె :సంజామల:సెప్టెంబర్ =15 ప్రజాజ్యోతి** సంజామల మండలం రామిరెడ్డిపల్లెలో టీడీపీ నాయకులు ఇష్టానుసారంగా మట్టిని తవ్వి, భారీ టిప్పర్ల ద్వారా జనావాసాల మధ్య నుంచి తరలిస్తున్నారని సంజామల రైతు సంఘం మండల కన్వీనర్ అబ్రహం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు నివసించే ప్రాంతాల మధ్య పెద్ద పెద్ద టిప్పర్లతో మట్టిని తరలించడం వల్ల దుమ్ము, కాలుష్యం, రోడ్లపై ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని, ప్రజల భద్రతను పట్టించుకోకుండా ఈ వ్యవహారం కొనసాగించడం దారుణమని అన్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత ఎమ్మార్వో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోందని అబ్రహం విమర్శించారు. మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? ఎంత పరిమాణంలో మట్టి తరలిస్తున్నారు? ఏ ప్రాంతం నుంచి మట్టి తీస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? అనే అంశాలపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి ఇబ్బంది కలిగించే విధంగా మట్టి తరలింపు జరుగుతుంటే అధికారులు ప్రేక్షక పాత్ర పోషించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అబ్రహం హెచ్చరించారు.

## చిన్నారుల, గర్భిణుల ఆరోగ్యాభివృద్ధే లక్ష్యంగా 'పోషణ మాసోత్సవాలు'





**దువ్వూరు,సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి )** మండలం పరిధిలోని గుడిపాడు, దువ్వూరు సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని సూపర్ వైజర్ వర లక్ష్మి,సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9 వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణమాసోత్సవాలు కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అంగన్వాడీ కేంద్రంలో నెల రోజులపాటు జరుపుకుంటామని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము "మన అంగన్వాడి మన బాధ్యత" అని అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార పంపిణీ కేంద్రాలుగా కాకుండా, సమాజ భాగస్వామ్యంతో కూడిన సంరక్షణ, ఆరోగ్య కేంద్రాలుగా మార్చడమే దీని లక్ష్యం అని,చిరుధాన్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, మరియు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే స్థానిక ఆహార పదార్థాలు, అలాగే గర్భవతులకు, బాలింతలకు, మరియు ఆరు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ప్రకారము పౌష్టికాహారాన్ని అందించడము మరియు అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు, మెనూ ప్రకారం నాణ్యమైన, వేడివేడి పౌష్టికాహారాన్ని అందించడం. మరియు సమాజ భాగస్వామ్యం అంగన్‌వాడీ కేంద్రంలో కమిటీలను బలోపేతం చేసి, పర్యవేక్షణలో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయడం. 6సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు అవసరమైన పోషణ, ఆటల ద్వారా కూడిన విద్యను (ఈసిసిఈ)అందించడం,ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పిఎంఎంవివై) గర్భిణులు, బాలింతల సంరక్షణకు ఆర్థిక సహాయం అందించే పిఎంఎంవివై కి అర్హులైన మహిళలందరినీ నమోదు చేయడం, ఐ వి ఆర్ కాల్స్ గురించి, పోషణ వాటిక ద్వారా అంగన్వాడి కేంద్రంలో నే కూరగాయలు,ఆకుకూరలు, మునగాకు పొడిని తయారుచేసి వాటి యొక్క వినియోగాన్ని సూపర్వైజర్ సౌజన్య అందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్త పద్మావతి ఆయా అనురాధ, చందన, ఏ.ఎన్.ఎం. చంద్రకళ పాల్గొన్నారు.

## చొప్పెల్ల గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో ఘనంగా వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం.



**ఆలమూరు సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):ఆలమూరు** మండలం చొప్పెల్ల గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో బాల గణపతి కమిటీ ఆధ్వర్యములో వినాయకచవితి వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సంవత్సరం భారీ వినాయక విగ్రహాన్ని నిలబెట్టారు.ఆలయ ప్రధాన పూజారులు యలమంచిలి రాజశేఖర్, బుచ్చిరాజు సోదరుల ఆధ్వర్యములో గణనాధుడికి విశేష పూజలు జరిపించారు.ఇక్కడ గణపతి నవరాత్రులు ఉత్సవాలు జరపడం ఇది ఇరవై అయిద సంవత్సరం అని, ఈ సంవత్సరం దాతల సహాయ సహకారాలతో అన్నసంతర్పణ చేయడానికి నిర్ణయించామని బాల గణపతి కమిటీ సభ్యులు తెలిపారు.నవ రాత్రులు ఉత్సవాలు చేయడానికి అనుమతులు, ఉచితంగా కరెంటు సరఫరా ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారికి,విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ వారికి, స్థానిక కొత్తపేట నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనందరావు వారికి, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ వారికి, చొప్పెల్ల గ్రామ కూటమి నాయకులకు, పోలీస్ శాఖ వారికి, విద్యుత్ శాఖ వారికి ఉత్సవ కమిటీ వారు ధన్యవాదములు తెలియజేసారు.

## అమరావతి : మొత్తం 163 పోస్టులతో ఏపీపీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

**అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ**




**నంద్యాల:సెప్టెంబర్=15 ప్రజాజ్యోతి** అమరావతిలో మొత్తం163 పోస్టులు డిప్యూటీ కలెక్టర్లు 11, ట్యాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు 14, డీఎస్పీ (సివిల్) 36, డీఎస్పీ (కమ్యూనికేషన్స్) 3, డీఈవోలు 14 పోస్టులు ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 1, ఆర్డీవోలు 3, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సర్వీసెస్ 15 పోస్టులు గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ 12, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ 2, డిస్ట్రిక్ట్ ఎంపాయ్‌మెంట్ ఆఫీసర్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 14, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ 35 పోస్టులు

## రైతాంగానికి మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి నిమ్మల రామానాయుడు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 15.** రైతాంగానికి మేలు జరిగేలా సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లోని చెరుకువాడలోను, పాలకొల్లు రూరల్ యాళ్లవాని గర్వు లోను రూ. 3.34 కోట్ల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణాలకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా యాళ్లవాని గిడ్డంగుల వద్ద మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. గత ప్రభుత్వంలో రైతు పండించుకున్న ధాన్యమును అమ్ముకోవాలంటే, రైస్ మిల్లుల వద్ద రాత్రింబవళ్లు వారం, పది రోజులపాటు పడిగాపులు పడాల్సి వచ్చేదని రైతుకు నచ్చిన మిల్లుకు ధాన్యమును అమ్ముకునే పరిస్థితి ఉండేది కాదని మంత్రి నిమ్మల అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకునేలా అవకాశం కల్పించామని ధాన్యం అమ్మిన 48 గంటల్లో సొమ్ములను రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1600 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ గిడ్డంగుల్లో, మౌళిక సౌకర్యాలు కల్పించి రైస్ మిల్లర్స్, రైతుల కోసం పనిచేస్తున్నామని తెలిపారు. వెంకటాపురం వద్ద మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నదని గత వైసిపి ప్రభుత్వము అభివృద్ధి పనులను పక్కన పెట్టేసిందని అన్నారు. అభివృద్ధి వైపు కన్నెత్తి చూడని వైసీపీని ప్రజలు కూడా కన్నెత్తి చూడవద్దని మంత్రి కోరారు.పాలకొల్లులో నాగరాజు పేట వద్ద ప్రధాన కాలువపై 12 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బ్రిడ్జి త్వరలో పూర్తవుతుంది అని పాలకొల్లు నియోజకవర్గం లో పలు గ్రామాలను దగ్గర దారిగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే అక్కడ రహదారులు మంచినీరు విద్యుత్ సౌకర్యాలు అత్యంత అవసరమని పాలకొల్లు నియోజవర్గం లో వాటికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.నియోజకవర్గ కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ఆటంకాలు లేకుండా చూడాలి

**సంప్రదాయ ఊరేగింపు యథావిధిగా నిర్వహించాలి: చిత్తరేనిపల్లె గ్రామస్థులు**



**నంద్యాల( రుద్రవరం)సెప్టెంబర్=15 ప్రజాజ్యోతి రుద్రవరం:** మండలంలోని చిత్తరేనిపల్లె గ్రామంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న వినాయక ఊరేగింపును ఈసారి కూడా యథావిధిగా కొనసాగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామ సెంటర్ నుంచి వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి వినాయక గుడి వద్దకు చేరుకుని, అక్కడి నుంచి తిరిగి గ్రామ సెంటర్‌కు తీసుకువచ్చి అనంతరం నిమజ్జనానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. అయితే ప్రస్తుతం కొంతమంది నాయకులు ఈ సంప్రదాయ ఊరేగింపునకు ఆటంకాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఏళ్లుగా కొనసాగుతున్న గ్రామ సంప్రదాయాలను ఎవరూ అడ్డుకోకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు స్పందించి, ఎలాంటి వివాదాలు, ఆటంకాలు లేకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని చిత్తరేనిపల్లె గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బసవేశ్వరుడు గణేశ్ ఉత్సవ సందర్బంగా ముగుల పోటీలు



**బనగానపల్లె :సెప్టెంబర్=15 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామం నందు వినాయక చవితి పండుగ సందర్భంగా బసవేశ్వరుడు గణేశ్ ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు హాజరై స్వామి వారిని దర్శించుకొన్న అనంతరం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:సెప్టెంబర్=15 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని వర్మ ఫోటో స్టూడియో సమీపంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక యువత, ప్రజలకు వినాయక చవితి పర్వదినం యొక్క విశిష్టతను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. పర్యావరణహితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## జాతీయ పోటీలకు పీడీ నాగిరెడ్డి ఎంపిక

**రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం**



**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):** ఎటపాక మండలం నల్లకుంట ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సోడే నాగిరెడ్డి జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన 44వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో 45ం వయస్సు విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించి జాతీయ పోటీలకు అర్హత సాధించారు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో అక్టోబర్ 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో నాగిరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ పెద్దలు నాగిరెడ్డిని అభినందించారు.

# సృజన వినోదిని కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

## గన్నవరంలో భక్తి సందడి..

### శాస్త్రోక్తంగా గణనాథుడి ప్రతిష్ఠాపన



**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో గణనాథుడి ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ ఘనంగా జరిగింది. గ్రామంలో దశాబ్దాలుగా ప్రత్యేక గుర్తింపు కలిగిన 'సృజన వినోదిని కమిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దాతలు వసంతాల అభిలాష్, వసంతాల సుజాత దంపతులు వినాయక విగ్రహాన్ని కమిటీకి విరాళంగా అందజేశారు. దాతల ఔదార్యాన్ని గ్రామస్తులు, కమిటీ నిర్వాహకులు అభినందించారు నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సృజన వినోదిని కమిటీ సభ్యులు వసంతాల భాస్కర్, తలగాని లోకేశ్వర్ రావు, ములిశెట్టి శ్రీను, ములిశెట్టి నాని, వల్లభనేని సత్యనారాయణ,తలగాని రవి కుమార్, కరి అజయ్ బాబు, వసంతాల అభిలాష్, వసంతాల ఉదయ్ కుమార్, వసంతాల అశ్విత్, తలగాని ఉదయ్ బ్రహ్మా, తలగాని సాయి వరుణ్, తలగాని సాయి తరుణ్, మల్లెల కుమార్, బండ్ల సాయి, కట్టా యశ్వంతు, పునుగుపాటి రాహుల్, కంటే మహేశ్, ములిశెట్టి శశీధర్, కార్తీక్ తదితరులతో పాటు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆరోగ్య రక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మారుమూల గిరిజనులకు మెరుగైన వైద్యం అందించేలా పకడ్బందీ ప్రణాళికలు

విమర్శలకు తావు లేకుండా అత్యవసర వైద్య సేవలు గొల్లగుప్పలో స్పందించిన వైద్య సిబ్బందికి ప్రశంసలు

ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల ఆరోగ్యం, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం, సంక్షేమం అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మారుమూల ఆదివాసీ గూడేలకు అంబులెన్స్ సర్వీసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అత్యవసర సేవలను చేరువ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం 'డ్రై డే' నిర్వహిస్తూ.. మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు నిరంతరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని గుర్తుచేశారు. ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో ఆదివాసీలు జ్వరాల బారిన పడ్డారని సమాచారం అందిన వెంటనే గౌరీదేవిపేట పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ శ్రీదేవి స్పందించారు. సుమారు 6 కిలోమీటర్లు కాలినడకన గ్రామానికి చేరుకున్న సిబ్బంది, జ్వరపీడితులకు రాపిడ్ డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహించారు.



ఫలితాల్లో మలేరియా నెగిటివ్ వచ్చినప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్‌తో మాట్లాడి 8 మందిని 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. పండుగ పూట కూడా బాధ్యతతో పనిచేసిన డాక్టర్ శ్రీదేవి, వైద్య సిబ్బందిని వైస్ ఎంపీపీ ప్రత్యేకంగా అభినందించారు. గిరిజనులు ఆరోగ్యం, సరైన ఆహారపు అలవాట్లపై వైద్యాధికారుల సూచనలు తప్పక పాటించేలా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీల నేతలు, ఆదివాసీ సంఘాలు చైతన్యం తీసుకురావాలని



ఈ సందర్భంగా మంగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# వినాయక చవితి ఉత్సవాలు, ఊరేగింపుల్లో నిబంధనలు పాటించాల్సిందే

ఎస్సై జి నరేష్.



**ఆలమూరు సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ హెచ్చరించారు. మండల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ముందస్తు పోలీసు అనుమతి లేకుండా ఎలాంటి డీజే సౌండ్ సిస్టమ్‌లు, భారీ శబ్ద పరికరాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మండలంలోని డీజే, సౌండ్ బాక్స్ నిర్వాహకులతో ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరగాలన్నదే పోలీసు శాఖ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. డీజేలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా అధిక శబ్దాల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, యువతలోనూ అధిక శబ్దం కారణంగా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఉత్సవాల పేరుతో నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదే విధంగా డీజే వాహనాలు, ఆటోలు, జనరేటర్లు లేదా ఇతర వాహనాల వద్ద బాణాసంచాను నిల్వ ఉంచడం, వాటి సమీపంలో బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఊరేగింపుల సమయంలో అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వినాయక విగ్రహాల ఊరేగింపుల్లో అశ్లీల నృత్యాలు, అసభ్యకర ప్రదర్శనలు నిర్వహించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా రెచ్చగొట్టే పాటలు, వివాదాస్పద గీతాలు ప్రసారం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించే డీజే వాహనాలను నిలిపివేసి సీజ్ చేయడంతో పాటు, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు, యువత పోలీసు శాఖకు సహకరించి నిబంధనలను పాటించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచే విధంగా ఉండాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఊరేగింపులను నిర్వహించాలని, పోలీసుల సూచనలను పాటిస్తూ నిర్ణీత మార్గాల్లోనే కార్యక్రమాలను కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా నిర్వాహకులు పరస్పర సమన్వయంతో వ్యవహరించి పోలీసు సిబ్బందికి సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని, ఉత్సవాల పవిత్రతను కాపాడుతూ అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆలమూరు ఎస్సై కోరారు.

## పెనికేరులో వ్యక్తి ఆత్మహత్య.



**ఆలమూరు సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆలమూరు పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం పెనికేరు గ్రామానికి చెందిన అల్లం శ్రీనివాస్ (56) సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడు మద్యానికి బానిసై ప్రతిరోజూ కుటుంబ సభ్యులను డబ్బుల కోసం వేధిస్తున్నట్లు సమాచారం.మొన్న రాత్రి కూడా డబ్బులు ఇవ్వకపోతే చనిపోతానని బెదిరించడం జరిగిందని, అతని భార్య వినాయక ఆలయానికి వెళ్లిందని,తిరిగి వచ్చి చూసేసరికి అతను ఉరి వేసుకుని కనిపించడంతో ఆమె పెద్దగా కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుని భార్య అల్లం అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నప్రసాద సేవ

**సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**అన్నప్రసాద వితరణకు సహకరించిన వసంతాల వెంకటేశ్వరరావు (బాబు) --విజయ దంపతులు**



**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గౌరీదేవిపేట గ్రామానికి చెందిన వసంతాల వెంకటేశ్వరరావు (బాబు)--విజయ దంపతులు అన్నప్రసాద వితరణకు సహకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మిక సేవాభావంతో ముందుకు వచ్చిన వసంతాల వెంకటేశ్వరరావు (బాబు)--విజయ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సీజనల్ వ్యాధులపై అవగాహన!..

**ధోమకాటు వేయకుండా జాగ్రత్తలుతీసుకోవాలి!..**

**జీడిగుప్పపి.హెచ్.సి,డాక్టర్ నిరంజన్ కుమార్!..**



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** దోమకాటు వలన వచ్చేవ్యాధులు, విషజ్వరాల విషయంలోచాలా జాగ్రత్తలు తీసుకోవాలని, జీగిగుప్ప, పి.హెచ్.సి, వైద్యులు డాక్టర్ నిరంజన్ కుమార్,సూచించారు. మంగళవారం, సీతంపేట, గ్రామంలో దోమ తెరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, దోమతెరలు ఏలావాడాలి ఉపయోగాలు ఏమిటి, ఏమి చేయకూడదు ఏమి చేయాలి? ఆరోగ్యాన్ని ఏలా కాపాడుకోవాలి పరిసరాలని శుభ్రంగా ఏలా ఉంచుకోవాలి? అనే విషయాలువివరించారు. దోమతెరల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. దోమ తెరలు, పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. గ్రామకమిటీ మెంబర్స్, ఎం.ఎల్.హెచ్.పి,ఏ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ పి రామారావు, ఏ.ఎన్.ఎం,లు ఆర్ భూబమ్మ, సునీత, అనూరాధ, రాజ్యలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

## ఇందుమూలంగా తెలియ జేయునది ఏమనగా?..

**ఎం.పీ.టీ.సీ,ఎన్నికల పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల**



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలో ఎం.పీ.టీ.సీ, ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని, ఎం.పీ.డీ.వో, పిఇమ్మాని యేల్, తెలిపారు. మంగళవారం, మండలంలోని మొత్తం 7 ఎం.పీ.టీ.సీ, స్థానాలకు గాను 24 పోలింగ్ స్టేషన్లను, ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే తెలియజేయుటకు బుధవారం వరరామ చంద్రాపురం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ సమావేశానికి, అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు హాజరై, తమ అభ్యంతరాలు, సూచనలను తెలియజేయవసిందిగా కోరుతున్నానని పేర్కొన్నారు.

# మర్రిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్





**కూనవరం సెప్టెంబర్ 15. ప్రజా జ్యోతి కూనవరం:** మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోడే వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషతో పాటు హిందీ భాషపై కూడా పట్టు సాధించాలని సూచించారు.హిందీ మన దేశంలో విస్తృతంగా మాట్లాడే భాషగా, దేవనాగరి లిపి నుంచి అభివృద్ధి చెందిన విశిష్టమైన భాషగా గుర్తింపు పొందిందని హిందీ అధ్యాపకురాలు శాంతి తెలిపారు. మాతృభాష, ఆంగ్ల భాషలతో పాటు జాతీయ స్థాయిలో ఉపయోగపడే హిందీని ప్రతి విద్యార్థి తప్పక నేర్చుకోవాలని ఆమె సూచించారు.హిందీ దివస్ సందర్భంగా విద్యార్థుల్లో భాషపై ఆసక్తిని పెంపొందించేలా వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, అనిల్‌కుమార్, సీత, కామేశ్వరరావు, మమత, రాజులుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు








**చాగలమర్రి , సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో వినాయకచవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన పూజారి పవన్ కుమార్ ఆధ్వర్యములో గణనాధుడికి విశేష పూజలు జరిపించారు.ఉభయదాతలు యల్లంపల్లె రవికిరణ్ ధర్మపత్ని వెంకట లక్ష్మి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు దంపతులచే ఉభయదారులకు శాలువ కప్పి సత్కరించారు.పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ వాసవి యువజన సంఘం కమిటీ ఆధ్వర్యములో జ్ఞాపికను అందజేశారు.గణనాధుడు విగ్రహ దాత కామిశెట్టి రమేష్ కుటుంబసభ్యులకు వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ శాలువ కప్పి సత్కరించారు.శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో నిర్వహించిన తంబోల లక్కిడిప్ ద్వారా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.మొదటి రోజు కామిశెట్టి ప్రసాద్ ధర్మపత్ని ప్రమీల గార్లు స్వామి లడ్డును వేలంపాట పాడి కైవసం చేసుకున్నారు.అందుకు గాను ఆలయ కమిటీ ఆధ్వర్యములో శాలువ కప్పి సత్కరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉభయదారుల ఆధ్వర్యములో పూజ అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో - అధిక ఆదాయం

## చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి

## కలెక్టర్ వినోద్‌కుమార్



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ సూచించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను ప్రోత్సహించడం ద్వారా తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో రైతులకు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు.కలెక్టరేట్‌లో మంగళవారం జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పంటల పరిస్థితి, రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు, విత్తనాల లభ్యత, ప్రదర్శనా క్షేత్రాలు, రైతుల శిక్షణ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఎల్‌నినో ప్రభావం వంటి వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వినియోగం తగ్గించే పంటలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాపట్ల ప్రాంతంలోని పరిస్థితులు చిరుధాన్యాల సాగుకు అనుకూలంగా ఉన్నందున ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకునే నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.సాగులో అధిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడే విధానాలు, సమగ్ర పురుగు,తెగుళ్ల నివారణ, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రైతులకు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు.2026, 27లో పోషక నిర్వహణ, మొక్కల రక్షణ చర్యలకు సంబంధించి 100 హెక్టార్ల చొప్పున లక్ష్యాలు నిర్దేశించగా, ఇందుకోసం రూ.2.50 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. పథకాల అమలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి ఖలీం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంపై గ్రామాల్లో తిరుగుతూ రైతుల సమస్యల పరిశీలన

## వరి సాగుపై రైతులతో ముఖాముఖి పొలాల్లో

## పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు క్షేత్రస్థాయిలో పర్యటించారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం టోల్‌గేట్ వద్ద నుంచి పర్యటన ప్రారంభించిన ఆయన ద్విచక్ర వాహనంపై గ్రామాల్లో తిరుగుతూ చందోలు, సంగుపాలెం, కోమలి, భవనంవారిపాలెం గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించారు.వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులను వెంటబెట్టుకుని పొలాల్లో పంట పరిస్థితి, సాగునీటి లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం, ప్రభుత్వ సూచనల నేపథ్యంలో వరి సాగు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొలాల వద్దే రైతులతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే. వారి ఇబ్బందులు, సాగుకు సంబంధించిన అవసరాలను తెలుసుకుని భరోసా కల్పించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం, అధికారుల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతుల సమస్యలు కార్యాలయాలకే పరిమితం కాకుం డా స్వయంగా గ్రామాలకు వెళ్లి తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పర్యటన కొనసాగించారు. సాగునీటి పరిస్థితి, పంటల స్థితిగతులపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి



**దువ్వూరు,సెప్టెంబర్15( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం తహసీల్దార్ సునీత వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వము తమ పరిష్కరించుటకు వినతి పత్రం ఇస్తున్నామని,కాని ప్రభుత్వం స్పందించ లేకపోవడం వలన నేటి నుండి సహాయ నిరాకరణ నిరవధిక సమ్మె వెళ్ళాలని నిర్ణయించి న్నారని తెలిపారు.ప్రభుత్వం మా విఆర్ఏ సమస్యలు స్పందించే వరకు ఎటువంటి ప్రభుత్వ విధులకు హాజరు కాలేమని తెలిపారు. మా సమస్యలు పరిష్కారం ఆయె వరకు బిఎల్ఓ లుగా పని చేస్తున్న మా విఆర్ఏ లకు మినహాయింపు ఇవ్వాలని కోరారు.వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీ ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని, అర్హత కలిగిన వారికి వీఆర్వో, వాచ్ మెన్లు,ఆఫీస్ సబార్డినేట్ తదితర పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, ఇతర పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏల మండల అధ్యక్షులు సంపత్,సెక్రటరీ నిజాం, సుబ్బారాయుడు,దస్తగిరి పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి భూమిపూజ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



**గుంటూరు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తెలిపారు. ఈ నెల 23న అబ్బురాజుపాలెం రెవెన్యూ పరిధిలోని సుమారు 12 ఎకరాల్లో జరగనున్న భూమిపూజ కార్యక్రమ స్థలాన్ని మంగళవారం ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు.పర్యటన సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్, భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ రవికుమార్, తుళ్లూరు ఎస్‌డీపీఓ మురళీకృష్ణ, ట్రాఫిక్, ఎస్‌బీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి గారి సేవకు కృతజ్ఞతగా సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం



**రామాపురం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో బిజెపి మండల అధ్యక్షులు గంప సుబ్బరాయుడు అధ్యక్షతన ఈరోజు సమావేశం జరపడం జరిగింది ఈ సమావేశంలో కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు మన ప్రధానమంత్రి గారు 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా 2047 వికసిత్ భారత్ సాధించాలని సమిష్టి సంకల్పానికి ప్రతి దీపం ఒక ప్రత్యేకంగా నిలుస్తుంది అందుకోసం సెప్టెంబర్ 17వ తేదీ మోదీ గారి జన్మదిన సందర్భంగా ఆశీర్వాద దీపం కార్యక్రమం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రతి బూతు పరిధిలో ప్రతి కుటుంబం ఒక దీపాన్ని వెలిగించి ఈ సంకల్పంలో పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి మండల అధ్యక్షుడు గంప సుబ్బరాయుడు, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ కర్ణపు సుధాకర్ రెడ్డి, కె.సీఆంజనేయులు, ట్రెజరర్ మోపురి భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గిరి వర్ధన్ కుమార్, విహెచ్పి వీరారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, కార్యదర్శి గంప చిన్న సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రామచంద్ర, ఆర్ రమణయ్య, దేరంగుల పిచ్చయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారుద

# పోక్సో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**బాపట్ల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని బాపట్ల సబ్‌డివిజన్ శక్తి టీమ్ సభ్యులు సూచించారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని భీమవారిపాలెం శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళలు, బాలల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ నేరాల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్‌తో పాటు 112, 181, 1930, 1972, 1098 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు కానిస్టేబుల్ కుటుంబరావు నాయక్, మహిళా కానిస్టేబుళ్లు నారాయణమ్మ, స్వప్న, పాఠశాల ప్రిన్సిపల్ విజయ మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైఅధికారులు ఆదేశాల మేరకు!..

### రేఖపల్లి,పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మొదటి విడత పూర్తయిందని రెండవ విడతలో భాగంగా, ధోమతెరలు పంపిణీ కార్యక్రమం ముమ్మరం చేశామని రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,స్పష్టంచేశారు. పోలవరం జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు ఆఫీసర్, చింతూరు వారి ఆదేశాల ప్రకారం, జిల్లా మలేరియా అధికారి మరియు డిప్యూటీడి. ఎం.హెచ్. ఓ, రేఖపల్లి వైద్య అధికారి డాక్టర్ నీలూఫర్, పర్యవేక్షణలో వరరామచంద్రాపురం, మండలం ములకన పల్లి సచివాలయం పరిధిలోని కొక్కెరగూడెం, కుందులూరు, గ్రామాలలో దోమతెరలు పంపిణీ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమతెరలు పంపిణీ కార్యక్రమం పూర్తయింది. మంగళవారం, రెండోవిడతలోభాగంగా కొక్కెరగూడెం, కుందులూరు, గ్రామాలలో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ,నివారణ చర్యలలో భాగంగా క్రిమిసంహిత దోమతెరల పంపిణీ కార్యక్రమం స్థానిక పెద్దలు, వి.ఓ.చంద్రకళ,వి. ఓ.ఏ,ఎం రజిని,గ్రామ పెద్ద, సింగయ్య, వైద్య సిబ్బంది ఎం.పి.హెచ్.ఈ.వో,సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ఎస్ సత్యనారాయణ, ఆశ వర్కర్ ఎం లక్ష్మి,అంగన్వాడీ టీచర్ ఎస్ రమాదేవి, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండలంలో ఘనంగా గణపతి నవరాత్రోత్సవాలు

**భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పూజలు**

**ప్రత్యేక మండపాల్లో లంబోదరుడి ప్రతిష్ఠాపన**





**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలవ్యాప్తంగా వినాయక చవితి పర్వదిన వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో సైతం గణపతి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించి వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించారు. గన్నవరంలో 'విక్రమార్క యూత్' ఆధ్వర్యంలో గణనాథుని ప్రతిమను ప్రతిష్ఠించి తొలిరోజు పూజా కార్యక్రమాలను వైభవంగా ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీదేవిపేట, నందిగామ, తోటపల్లి తదితర గ్రామాల్లోని గణపతి మండపాలను విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పత్రి, నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రోత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు పకడ్బందీ ఏర్పాట్లు చేశాయి. రానున్న తొమ్మిది రోజుల పాటు భక్తుల సందర్శనార్థం సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.

## లక్ష్మీపురంలో మినీ గోకులానికి భూమి పూజ

**మండలవ్యాప్తంగా 7 పశువుల షెడ్లకు ప్రభుత్వం మంజూరు**


**టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు**



**ఎటపాక, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎటపాక మండలవ్యాప్తంగా ఏడు మినీ గోకులాలు (పశువుల షెడ్లు) మంజూరైనట్లు తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని పాలమడుగు గ్రామంలో పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించడంతో పాటు పశువులకు సురక్షితమైన వసతి కల్పించేందుకు ప్రభుత్వం మినీ గోకులాలను మంజూరు చేసిందన్నారు. మండలంలోని ఏడు ప్రాంతాల్లో పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లక్ష్మీపురం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉండేటి రమేష్, పర్శిక రాంబాబు, కురసం రమేష్, కురసం కన్నయ్య, కురసం రామలక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది టీఏ కణితి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి!

**:-ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ నాయకుడు దాట్ల సుబ్బారాజు,**



**కౌతాళం, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కౌతాళం మండలంలో ఏర్పాటు చేసిన గణపతి స్వామి ను వైఎస్సార్సీపీ నాయకుడు దాట్ల సుబ్బారాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలందరి సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బారాజు మాట్లాడుతూ ఈ వినాయక చవితి సందర్భంగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని కోరుకుంటురు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గణపతి రాజు కుమార్ రాజు డాక్టర్ అప్పులు ఎంపిటిసి రాజహమ్మద్,ఈడిగ సతీష్,ఈరేష్ ,ఆనంద్ సత్య గౌడ్ ఉపేంద్ర గౌడ్ రాము డ్రైవర్ లింగన్న మూలేమాన్ నరసింహులు ఎన్టీఆర్ నగర్ వీరేష్ సాయిబాబా మోదిన్, పి బాషా సాబ్ దాట్ల యూత్ తదితరులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణం కాపాడుకుందాం

**పాత్రికేయ గణపతికి ఘనంగా రెండవ రోజు వేడుకలు**

**కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి గారి చేతులమీదుగా ప్రసాద వితరణ**

**కందనవోలు దినపత్రిక వ్యవస్థాపకులు కురువ శ్రీనువాసులు అన్నదానం**







**కర్నూలు,సెప్టెంబర్ 15:( ప్రజా జ్యోతి,స్టాఫ్ రిపోర్టర్,)** కర్నూలు జిల్లా కలెక్టరేట్,సమాచారం శాఖ ఆవరణలో పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం రెండవ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి వ్యాపారి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు జరిపించారు.పూజల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి,జేసీ. నూరుల్ ఖమర్లు హాజరై పూజలుచేశారు. అనంతరం కందనవోలు దినపత్రిక వ్యవస్థాపకులు కురువ శ్రీనువాసులు అన్నదానం ఏ ర్పాటుచేశారు.ఈ సందర్భంగా కురువ శ్రీనువాసులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి,ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు.అంతేకాకుండా ప్లాస్టిక్ నివారణకు సహకరిస్తూ మట్టి గణపతి విగ్రహాలను పూజంచడం ద్వారా పర్యావ రణంను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు భక్తులు,ప్రజలను ఆకట్టు కుంటున్నాయని తెలిపారు.గణ నాథుడి సన్నిధిలో అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని,భక్తులకు అన్న ప్రసాదం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారిని కె.జయమ్మ, హరినాథ్ రెడ్డి,టి. రామకృష్ణ, పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మంజునాథ్ యాదవ్ శ్రీనాథ్ రెడ్డి,అవినాష్, సాగర్,రా ఘవేంద్ర గౌడ్, పరశురాం, వి.విజయ్ కు మార్ యాదవ్,గిలిగిత్త విజయ్ కుమార్, కిషోర్ కుమార్ రెడ్డి, ప్రకాష్,పుల్లం రాజు, గంగాధర్, అంజి, రమేష్, చెన్నయ్య,నర సింహ, పాత్రికేయులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిల్లిస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆనంద్ ఐఏఎస్ గారికి వినతిపత్రం సమర్పణ



**సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-అనంతపురం లో ట్రిల్లీస్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన సంఘటనలో బెస్త కులస్తులకు జరిగిన తీవ్ర అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు బెస్త మరియు మత్స్యకార సంఘాల నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో కలసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఐఏఎస్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మరియు క్యాడర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బెస్త సేవా సంఘం నాయకులు ఇతర ప్రముఖులు:**

బెస్త పవన్ కుమార్ – డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బెస్త కార్పొరేషన్
బెస్త భాస్కర్ – జిల్లా ప్రధాన కార్యదర్శి, బెస్త సేవా సంఘం
బెస్త నాగరాజు – నగర అధ్యక్షుడు, బెస్త సేవా సంఘం సుధ
గిరిధర్ – జిల్లా ట్రెజరర్, బెస్త సేవా సంఘం
అంచెల రామాంజనేయులు – నగర ప్రధాన కార్యదర్శి బెస్త సంఘం
బెస్త వెంకటేష్ – జిల్లా అధ్యక్షుడు, జాతీయ మత్స్యకార సంఘం
రమణ – జిల్లా గౌరవ సలహాదారులు (మాజీ సర్పంచ్)

**మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు క్యాడర్:**

వెంగముని – రాష్ట్ర ఉపాధ్యక్షులు, మత్స్యకార సంక్షేమ సమితి
రాజేశ్వరి – రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మత్స్యకార సంక్షేమ సమితి
జశ్వంత్ వ్యాస్ – జిల్లా అధ్యక్షులు, మత్స్యకార సంక్షేమ సమితి
బెస్త శివకుమార్ – జిల్లా ఇంచార్జి, మత్స్యకార సంక్షేమ సమితి
రామాంజనేయులు – జిల్లా ట్రెజరర్, మత్స్యకార సంక్షేమ సమితి
బెస్త బాలన్న – నగర గౌరవ అధ్యక్షులు, మత్స్యకార సంక్షేమ సమితి
బెస్త అశోక్ కుమార్– నగర అధ్యక్షులు, మత్స్యకార సంక్షేమ సమితి
చందు, దుర్గా– మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు/క్యాడర్ పాల్గొన్నారు.

## గుంతలమయమైన ప్రధాన రహదారి.. హ్యూమన్ రైట్స్ ఆగ్రహం

**వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్**



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతిప్రతినిధి)** వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల లోని కడప--విజయవాడ ప్రధాన రహదారిపై కాలువకట్ట సమీపంలో రోడ్డు తీవ్ర గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో రహదారిపై వెళ్లే వాహనదారులు, స్థానిక ప్రజలు నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారు. గోతులను తప్పించబోయి పలువురు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రంగా గాయపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం వాహనాల రాకపోకల వల్ల దుమ్ము, ధూళి ఎగసిపడటంతో రోడ్డుపక్కన ఉండే నివాసితులు, వ్యాపారులు శ్వాసకోశ, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల మరమ్మతులు చేపట్టిన ఈ రహదారి ఏడాది కూడా గడవకముందే మళ్లీ గుంతలమయంగా మారడంపై ప్రజలు అధికారుల పనితీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తీవ్రంగా స్పందించారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆర్అండ్బీ (=ఒడీ) అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడికి లేదా ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదు చేయడానికి వెనుకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీ ప్రవీణ్, కిసాన్ మోక్ష జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్న స్వామి హుండీ లెక్కింపు



**కౌతాళం, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు మంగళవారం రోజున హుండి లెక్కించారు ఈ ఉండి 14 రోజులది 1,20,72,793/- రూపాయలు అలాగే అన్నదానం హుండీ 10,76,772/-రూపాయలు మొత్తం.1,31,49,565/- రూపాయలు వచ్చింది. సెంట్రల్ బ్యాంకు అఫ్ శ్రీలంక 50 రూపాయలు వచ్చింది.బంగారం 31గ్రాములు 770 మిల్లి గ్రాములువెండి 14 కేజీలు 500 గ్రాములు వచ్చిందని వారు తెలిపారు.2026 శ్రావణమాసం ఉత్సవాల సంబంధించి శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి ఆధ్వర్యంలో మరియు పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి శ్రీ బి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు మరియు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,ఉరుకుంద సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంభ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

# వై ఎస్సార్ పార్టీ విస్తృత మండల స్థాయి సమావేశం కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల:సెప్టెంబర్ =15 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణం ఫంక్షన్ హాల్ నందు కోవెలకుంట్ల మండల స్థాయి వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధం కావాలంటూ వైఎస్సార్సీపీ శ్రేణులకు పిలుపు నిచ్చిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల్లో ప్రతి చోట గట్టిపోటీ నిద్దాం.... ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం...... 2024 ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా నెరవేర్చలేదు... 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 హామీ ఏమయింది బాబు.... నిరుద్యోగులకు నెలకు 3000 వేల రూపాయల హామీ ఏమయింది బాబు.... సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాను అన్న హామీ ఏమయింది బాబు నీవు చెప్పిన హామీలు అన్ని గాలిలోనే ఉన్నాయి బాబు శ్రీశైలం రియర్వాయర్ లో 870 అడుగులు పైన ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించలేని దద్దమ్మ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం గతంలో 854 అడుగులకే రైతులకు నీరు అందించిన ఘనత వైఎస్సార్సీపీ పార్టీ ది ఈకార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు భూమా కిషోర్ కుమార్ రెడ్డి ,వైఎస్సార్సీపీ నాయకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి ,ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కర్రా గిరిజా హర్షవర్ధన్ రెడ్డి కోవెలకుంట్ల మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బీవీ నాగార్జున రెడ్డి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి కానాల రవిరెడ్డి ,మండల పరిషత్ అధ్యక్షురాలు భీమిరెడ్డి రమాదేవి వైస్ ఎంపీపీ షాజహాన్ బేగం ,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి కలుగొట్ల రాంభూపాల్ రెడ్డి అందె శ్రీనివాస రెడ్డి ,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి , ఆమడాల భాస్కర్ రెడ్డి సప్తగిరి నాగేశ్వర రెడ్డి ,దిల్కు బాషా ,అక్బర్ బాషా దశరథ రెడ్డి శ్రీనివాస నాయక్ ,దండు మధు ,పెద్దకొప్పెర్ల హుస్సేన్ రెడ్డి ఎల్ ఐ సి రామసుబ్బారెడ్డి అమడాల వెంకటేశ్వర రెడ్డి గుల్లదుర్తి నాగార్జున రెడ్డి జోలదొరాశి సుబ్బారాయుడు కంపమల్ల లోకేశ్వర్ రెడ్డి సౌదరదిన్నె మధు సుధన్ రెడ్డి లింగాల డి.వి శేషిరెడ్డి ఎరువ శేషి రెడ్డి ,వల్లంపాడు రామిరెడ్డి గోవిందిన్నె రమేష్ రెడ్డి గుంజలపాడు రామసుబ్బారెడ్డి అమడాల శంకరయ్య అమడాల మద్దిలేటి భీమునిపాడు ఓబుల్ రెడ్డి చిన్నకొప్పెర్ల మోహన్ రెడ్డి ,రాంభూపాల్ రెడ్డి జస్వంత్ రెడ్డి ధనికొండ నాగేశ్వర్ రెడ్డి డిష్ ప్రసాద్ రెడ్డి గుద్దేటి సుధాకర్ రెడ్డి ,లాయర్ బాబు ,వాలంటీర్ మధు ,ఎన్ ఎం డి హుస్సేన్ మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గోన్నారు

# బంధుత్వం వేరు.. రాజకీయ బంధం వేరు

- తమ్మినేనిపై విమర్శలకు పార్టీ వేదికను వాడటం సరికాదు
- తమ్మినేని పై అనుచిత వాఖ్యలు చేస్తున్న వ్యక్తులను నియంత్రించాల్సిన బాధ్యత పార్టీకి ఉంది
- వేదికపై నాయకులు ఖండించకుంచకుండా చిరునవ్వులు చిందించడం హేయనీయం
- ధర్మాన సోదరులు అనుసరిస్తున్న స్వపక్షం విపక్ష పాత్ర వల్ల పార్టీకి నష్టం వాటిల్లుతుంది
- ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లాలో వైసీపీ పార్టీకి నష్టం
- యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాల్సిన సమావేశాన్ని సీనియర్ నాయకుడు తమ్మినేని సీతారాంపై రాజకీయ విమర్శలు చేయడానికి ఉపయోగించడం బాధాకరమని వైసీపీ యువ నాయకుడు తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్ అన్నారు.సోమవారం ఆమదాలవలసలో తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఆముదాలవలసలో జరిగిన వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. చింతాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ప్రత్యేక పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంటరీ పార్టీ పరిశీలకుడు కుంబా రవిబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారని స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని ఎలా సిద్ధం చేయాలి, కేడర్‌ను ఎలా బలోపేతం చేయాలి అనే అంశాలపై చర్చ జరగాల్సిన వేదికలో తమ్మినేని సీతారాంను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని చిరంజీవి నాగ్ ప్రశ్నించారు గొర్లె కిరణ్‌కుమార్ చింతాడ రవికుమార్ సేవలను ప్రశంసిస్తూ మాట్లాడటం తమకు అభ్యంతరం కాదని, అయితే తమ్మినేని సీతారాం, ప్రస్తుత ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మధ్య కుటుంబ సంబంధాలను ప్రస్తావించి వారిద్దరూ ఒకటేననే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. రక్తసంబంధం వేరు రాజకీయ సంబంధం వేరు.. కుటుంబ బంధుత్వం వేరు.. రాజకీయ ప్రయాణం వేరు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు.కేవలం బంధుత్వం ఉందనే కారణంతో తమ్మినేని సీతారాం, కూన రవికుమార్ మధ్య రాజకీయ అనుబంధం ఉందని, వ్యక్తిగత రాజకీయ అవగాహన ఉందని ఆరోపించడం వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు. తమ్మినేని సీతారాంకు కూన రవికుమార్‌తో రాజకీయంగా ఎటువంటి అనుబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.చింతాడ రవికుమార్‌పై వరుసగా పోలీసు కేసులు నమోదవుతున్న అంశాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించి, ప్రభుత్వం మీద పోరాటం చేస్తున్నందుకే కేసులు వస్తున్నాయని చెప్పడం ఒకవైపు, తమ్మినేని సీతారాంపై ఎలాంటి కేసులు పెట్టడం లేదని పోల్చడం వెనుక ఉద్దేశం ఏమిటని చిరంజీవి నాగ్ ప్రశ్నించారు. ఒక నాయకుడిపై కేసులు ఉండటం, మరో నాయకుడిపై కేసులు లేకపోవడాన్ని కుటుంబ సంబంధాలకు లేదా రాజకీయ అనుబంధాలకు ముడిపెట్టడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు.అయితే ఈ వ్యాఖ్యల కంటే తనకు మరింత బాధ కలిగించింది వేదికపై ఉన్న ముఖ్య నాయకుల వైఖరేనని చిరంజీవి నాగ్ అన్నారు. తమ్మినేని సీతారాంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తులను నియంత్రించాల్సిన బాధ్యత పార్టీ తరపున వేదికపై ఉన్న నాయకులకు ఉందని, కానీ వారెవరూ ఖండించకుండా చిరునవ్వులు చిందించడం ఏమిటని ప్రశ్నించారు. సీనియర్ నాయకుడిపై అవాకులు చవాకులు మాట్లాడుతుంటే మౌనంగా ఉండటం వారి స్థాయికి తగదన్నారు. పార్టీ శ్రేణులకు ఐక్యత, క్రమశిక్షణపై హితబోధ చేయాల్సిన సమావేశం వ్యక్తిగత విమర్శలకు వేదికగా మారడం వైసీపీకి మంచిది కాదన్నారు.తమ్మినేని సీతారాంకు 45 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, రాష్ట్ర మంత్రిగా, సభాపతిగా పనిచేసిన సీనియర్ నాయకుడని చిరంజీవి నాగ్ గుర్తుచేశారు. ఎన్టీఆర్‌తో రాజకీయ ప్రయాణం చేసిన సమయంలోనూ, అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీలోనూ పార్టీ కట్టుబాట్లకు లోబడి, పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ పనిచేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ విజయానికి తన తండ్రి కూడా కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత వైసీపీ పరిస్థితిపై పార్టీ అగ్ర నాయకత్వం స్వతంత్ర సంస్థతో సర్వే నిర్వహించాలని చిరంజీవి నాగ్ కోరారు.ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో వాస్తవంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మాన సోదరులు అనుసరిస్తున్న స్వపక్షంలో విపక్ష పాత్ర వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని, ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని అన్నారు స్వతంత్ర సంస్థ ద్వారా సర్వే నిర్వహిస్తే జిల్లాలో పార్టీ వాస్తవ పరిస్థితి, ధర్మాన కృష్ణ దాస్ నాయకత్వంపై కార్యకర్తలకు ఉన్న అభిప్రాయం, ప్రజాభిప్రాయం స్పష్టమవుతుందని తెలిపారు. రక్త సంబంధీకులుగా ఉండి రాజకీయంగా ప్రత్యర్థులుగా కొనసాగుతున్న కుటుంబాలు జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని చిరంజీవి నాగ్ అన్నారు. అందువల్ల కుటుంబ బంధుత్వాలను రాజకీయ సంబంధాలతో ముడిపెట్టడం సరికాదన్నారు. ధర్మాన సోదరుల మేనల్లుడు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉండగా,వారు వైసీపీలో ఉన్నమాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వారికి, తమ మేనల్లుడుకు ఉండే రాజకీయ మ్యాచ్ ఫిక్సింగ్ కూడా తేటతెల్లశీ చేయాలని చిరంజీవి నాగ్ కోరారు.జిల్లాలో సామాజిక వర్గాల నేపథ్యంలో పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న రాజకీయ సమీకరణాలు ప్రజలకు తెలుసని, కింజరాపు--ధర్మాన కుటుంబాల మధ్య రాజకీయ దోబూచులాటలు, పరస్పర రాజకీయ ప్రయోజనాలపై జరుగుతున్న చర్చలు కూడా ప్రజలకు తెలియనివి కావన్నారు.గతంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో ధర్మాన ప్రసాదరావు జోక్యంపై గొర్లె కిరణ్‌కుమార్ స్వయంగా ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని చిరంజీవి నాగ్ గుర్తుచేశారు. ఆ సమయంలో తన తండ్రి తమ్మినేని సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండగా, ఈ అంశాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,ఎచ్చెర్లలో రాజకీయ జోక్యాన్ని నియంత్రించగలిగిన విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి గతాన్ని మరిచి ఇప్పుడు తన తండ్రిపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.చింతాడ రవికుమార్‌ను ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ అధిష్ఠానం నియమించినప్పుడు తాము స్వాగతించామని చిరంజీవి నాగ్ తెలిపారు. గత పదేళ్లకు పైగా నియోజకవర్గంలో పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ కేడర్, ముఖ్య నాయకులు పనిచేశారని, ఎప్పుడూ పార్టీ అధినేత నిర్ణయానికి వ్యతిరేకంగా వెళ్లలేదన్నారు శ్రీకాకుళం పార్లమెంటరీ పరిధిలో పార్టీ కార్యక్రమాల్లో తన తండ్రి చురుకుగా పాల్గొంటున్నారని, ఆయనకు చిల్లర రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంగా నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలకు ఎన్నికల వ్యూహం, పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కేడర్‌ను సమాయత్తం చేసే అంశాలపై దిశానిర్దేశం చేయాల్సింది పోయి, ఒక సీనియర్ నాయకుడిని రాజకీయంగా దూషించడానికే సమావేశం పరిమితం కావడం బాధాకరమని చిరంజీవి నాగ్ అన్నారు.నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో..జిల్లాలో పాటు రాష్ట్రస్థాయిలోనే పలువురు ఉద్దండలను ఢీకొట్టిన చరిత్ర తన తండ్రికి ఉందన్నారు. ఇదే విషయాన్ని, తన తండ్రి పై విమర్శలు చేస్తున్నవారు గుర్తుంచుకోవాలన్నారు.పార్టీ వేదికపై తమ్మినేని సీతారాంపై తప్పుగా మాట్లాడిన వారిని ముఖ్య నాయకులు నియంత్రించి ఉంటే ఈ వివాదం వచ్చేది కాదన్నారు. వ్యక్తిగత విమర్శలకు కాకుండా పార్టీ ఐక్యతకు, భవిష్యత్ ఎన్నికల్లో వైసీపీ విజయానికి నాయకులు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

## గ్రామాలతోనే రాష్ట్ర అభివృద్ధి

- ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలు
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామాలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు అన్నారు.రణస్థలం మండ కేంద్రంలో నగరపాలేం గ్రామస్తులకు అప్పటి ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు సహకారంతో భానోజీ నాయుడు ఆధ్వర్యంలో జే ఆర్ పురం జంక్షన్ నుంచి బండి పాలెం వరకు రెండు కోట్లు బీటీ రోడ్డు వేయడం జరిగింది.ఈ మేరకు మంగళవారం నాడు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పిన్నింటి భానోజీ నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సరైన రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నా ఎన్నో గ్రామాలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మోక్షం లభించిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు బీటీ రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు . ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ నాయకత్వంలో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , వాళ్ల రమణ ,కరిమజ్జి మల్లేష్ , కరిమజ్జి శ్రీను జనసేన నాయకులు పంపురెడ్డి అప్పల నాయుడు , కెల్ల గోవిందరావు , పంపురెడ్డి ఆదినారాయణ కెల్ల ఆదినారాయణ కెల్ల అప్పలనాయుడు కలిశెట్టి భద్రయ్య కలిశెట్టి అప్పలనాయుడు రౌతు రమణ పొట్నూరు రమణ, గొర్లే హరి గంట్యాడ అప్పలనాయుడు రౌతు రమణ, స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి!..

ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే? ఊరుకొం!..

వేతనాలు వెంటనే ఎకౌంట్ లో వేయాలి!..

సి.పి.ఎం, పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్!..



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు సుమారు రెండు నుంచి మూడు నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం, ప్రభుత్వాలకు తగు నాని, మీడియా మాద్యాల్లో ప్రచారం నిర్వహిస్తున్న పాలకులు సమాధానం చెప్పాలని, సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ప్రశ్నించారు. మంగళవారం, వరరామ చంద్రాపురం, ఎం.పీ.డీ.వో, కార్యాలయం ముందు ఏ.పీ. ఓ, ఆఫీసులో కార్మికులు ధర్నాచేసి వినతిపత్రం ఇవ్వడం అందజేశారు.ఈసందర్భంగా పార్టీమండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మాట్లాడుతూ ఒకపక్క, ఎల్.ని.నో, ప్రభావంతో వర్షాలు లేక, పంటలు వేయక, కూలీలకు కూలిదొరకడం లేదని, మరోపక్కఉపాధి హామీపని చేయించుకొని వారికివేతనాలు రెండు మూడు నెలల నుంచి చెల్లించకపోవడం దారుణమని, ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతప్ప మరొకటి కాదని,ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.కోట్లాది రూపాయలు ఉపాధి హామీ పనికి చెల్లిస్తున్నామని ప్రచారం చేస్తూ ఆర్భాటాలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఇవాళ కోట్లాది రూపాయలు ఎవరు ఎకౌంట్లో చేరాయో చెప్పాలని డిమాండ్ చేశారు.కూలీల ఖాతాలో రాకుండా ఆడబ్బులన్నీ ఏమైనట్టుఅని ప్రశ్నించారు. తక్షణమే ఉపాధి కార్మికులకు వేతనాలుచెల్లించాలని లేదంటే మండల వ్యాప్తంగా కార్మికుల్ని సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ నాయకులు పంకు సత్తిబాబు, పూనెం ప్రదీప్ కుమార్,తుర్రం బాబురావు, సారా పాండురాజు, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లనాని ఆకస్మిక మృతిపై సాకే చంద్రశేఖర్ దిగ్భ్రాంతి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్


**సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు మాజీ శాసనసభ్యుడు, టీడీపీ నాయకుడు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మృతిపట్ల సాకే చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన మృతి తనను కలచివేసిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాల్సిందిగా దేవుడ్ని ప్రార్థిస్తున్నాన న్నారు.వైయస్సార్‌సీపీ హయాంలో ఉప ముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్యశా మంత్రిగా ఆళ్లనాని గారు పనిచేశారు అని కొనియాడారు.

## కౌతాళంలో వినాయకుని దర్శించుకున్న టిడిపి నాయకులు.



**కౌతాళం,సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** వినాయక చవితి సందర్భంగా కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కౌతాళం టిడిపి నాయకులు పాల్గొని గణనాథులను దర్శించుకొని గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండి,అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆశిస్తూ, తగిన వర్షాలు కురిసి అన్నదాతలు సిరిధానలతో వెల్లివిరిసిల్లలని స్వామి వారిని ప్రార్థించడం జరిగినది.ఈ కార్యక్రమములో సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు,రైతు అధ్యక్షుడు గిరి, రమేష్,యువ నాయకులు సుల్తాన్ సుభాన్ మరియు గొట్టయ్య,కమిటీ సభ్యులు శంభు, మారుతి,పీర పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ 2026 ఎన్నికల నోటిఫికేషన్ విడుదల





**కౌతాళం,సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు కేజీబీవీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు మంగళవారం రోజున నోటిఫికేషన్ విడుదల అయింది. సెప్టెంబరు 29వ తేదీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగును. మధ్యాహ్నం తర్వాత ఎంపికైన యాజమాన్య కమిటీ ఎస్ఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎంపిక చేస్తుంది.అదే రోజు పాఠశాల యాజమాన్య కమిటీ తొలి సమావేశం నిర్వహించనున్నారు. మండల విద్యాధికారులు రామాంజనేయులు, శోభారాణి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సెప్టెంబర్ 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు.

**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి, సెప్టెంబర్ 15** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షా వారి ఆదేశాల ప్రకారం (మెమో నెం. 977203/2019-11) నూతన "హవీజ మార్గదర్శకాలు - 2026" ఆధారంగా ప్యాపిలి మండలంలోని అన్ని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల (హవీజ) పునర్నిర్మాణానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైనట్లు మండల విద్యాశాఖాధికారులు మహేశ్వర రెడ్డి మరియు వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు:**

సెప్టెంబర్ 15: పాఠశాలల్లో ఎన్నికల ప్రకటన విడుదల.

సెప్టెంబర్ 18 (మధ్యాహ్నం 2:00 గంటలకు): పాఠశాల నోటీసు బోర్డులో ఓటర్ల జాబితా ప్రదర్శన.

సెప్టెంబర్ 25: ఓటర్ల జాబితాపై అభ్యంతరాల పరిశీలన మరియు తుది జాబితా ప్రదర్శన.

సెప్టెంబర్ 29 (ఎన్నికల రోజు):

ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు: హవీజ సభ్యుల ఎన్నిక.

మధ్యాహ్నం 1:30 నుండి 2:00 వరకు: ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక మరియు ప్రమాణ స్వీకారం.

మధ్యాహ్నం 3:00 నుండి 3:30 వరకు: నూతన కమిటీ మొదటి సమావేశం.

ముఖ్య గమనికలు మరియు విజ్ఞప్తి:

నూతన నిబంధనల ప్రకారం కమిటీ సభ్యులలో 50% మంది తప్పనిసరిగా మహిళలే ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులందరూ విధిగా పాఠశాలకు వచ్చి, ఈ ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొని పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీలను విజయవంతంగా ఎన్నుకోవాలని మండల విద్యాశాఖాధికారులు వెంకటేశ్వర నాయక్ మరియు మహేశ్వర రెడ్డి కోరారు.

## కూనవరం మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పర్యటన



**కూనవరం, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :**రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి బుధవారం నాడు కూనవరం మండలంలో పర్యటించనున్నారు. మండల పార్టీ వర్గాల సమాచారం మేరకు - బుధవారం ఉదయం 10 గంటలకు కూనవరం మండలం రేపాక కాలనీ గ్రామంలో పర్యటన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై కార్యకర్తలతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు కూనవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు కోరారు.

## శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు........



**చాగలమర్రి , సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో వినాయకచవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి పవన్ కుమార్ ఆధ్వర్యములో గణనాధుడికి విశేష పూజలు జరిపించారు. ఉభయదాతలు వల్లంకొండు మహేంద్ర ధర్మపత్ని ఉషారాణి కుమారులు చేతన్ కుమార్ , హర్షవర్ధన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు దంపతులచే ఉభయదారులకు శాలువ కప్పి సత్కరించారు. శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో నిర్వహించిన తంబోల లక్కిడిప్ ద్వారా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయదారుల ఆధ్వర్యములో పూజ అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తు గడువు పెంచాలి: బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తు స్వీకరణ గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని గొల్లప్రోలు బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గొల్లప్రోలులోని బీజేపీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో, పింఛన్ల దరఖాస్తుకు ఈ నెల 16వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా (12, 13, 14 తేదీల్లో) వరుస సెలవులు రావడం వల్ల పింఛన్లకు అవసరమైన సర్టిఫికెట్లు పొందడం, ఆధార్ కార్డుతో ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం, బ్యాంక్ ఖాతాలు తెరవడం వంటి పనులకు తీవ్ర ఆటంకం కలిగిందన్నారు. దీనికి తోడు పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్ సర్వర్లు సరిగ్గా పనిచేయకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మధు తెలిపారు. గడువు ముగిసిపోతుండటంతో అర్హులైన వారు పింఛన్లకు దూరం అవుతారనే భయం వారిలో నెలకొందని చెప్పారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతో స్పందించి, సర్వర్ సమస్యలను అధిగమించేలా చర్యలు తీసుకుంటూనే, దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇదిఇంద్రలోకం"కాదు"సుమీ!..




**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**వాహ్ ఇది ఏఇంద్రలోకం అనుకుంటున్నారా కాదుసుమీ సాక్షాత్తుమన వరరామచంద్రాపురం, కూనవరం, వద్ద ఉన్న శబరి, గోదావరి, సంఘం మంగళవారం, ఈ అద్భుతం ఆవిష్కృతమైంది. ఆకాశంలోఅద్భుతం ,భూ లోకంలోని కూనవరం, శివాలయం సమీపంలోని శబరి,గోదావరి, సంఘం. సందేపొద్దులకాడ సంపంగి నవ్వింది చందమామను చూడ జాబిల్లి వచ్చింది. అన్నట్టు, సూర్యుడు, జాబిల్లి, ఆకాశం, భూమి, నీరు, చెట్టు, గుడి, అద్భుతాన్నిఆవిష్కరించాయి.

# గొల్లప్రోలులో ఘనంగా గాంధీ జయంతి ముందస్తు క్విజ్ పోటీలు





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని గొల్లప్రోలు మున్సిపాలిటీ, మండలం లోని 15 హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ దివిజా సంపతి ఆధ్వర్యంలో ఘనంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని, పోటీ తత్వాన్ని పెంచడమే ముఖ్య ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో మండలం వ్యాప్తంగా ఉన్న 15 పాఠశాలల నుండి ఒక్కో టీమ్‌కు ఐదుగురు సభ్యుల చొప్పున మొత్తం 75 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం మూడు రౌండ్లలో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ క్విజ్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. విజేతల మొదటి స్థానం: శ్రీ గౌతమి ప్రైవేట్ స్కూల్, చేబ్రోలు. రెండవ స్థానం మాధురి విద్యాలయ గొల్లప్రోలు జెడ్పీ హైస్కూల్ ఏకే మల్లవరం టీమ్‌లు సంయుక్తంగా గెలుచుకున్నాలు. మూడవ స్థానం జెడ్పీ హైస్కూల్, చేబ్రోలు. ఈ సందర్భంగా కమిషనర్ దివిజా సంపతి మాట్లాడుతూ.. పోటీల్లో గెలుపొంది తమ సత్తా చాటిన 4 టీములకు అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకల్లో బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆమె ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సెలెట్ రాజు, మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాస్, శివ ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**కంబదూరు సెప్టెంబర్:15(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నేడు సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తిప్పయ్య వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు నేడు ఉదయం 11 గంటలకు కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. మండల పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కంబదూరు మండల పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో తిప్పయ్య కోరారు.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

**--తహసీల్దార్ ఎం సూర్యప్రభకు సమ్మె నోటీసు అందజేసిన ప్రత్తిపాడు వీఆర్ఏల సంఘం నాయకులు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ప్రత్తిపాడు మండల వీఆర్ఏల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని పేర్కొంటూ మంగళవారం తహసీల్దార్ ఎం సూర్యప్రభకు వినతిపత్రంతో పాటు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో వీఆర్ఏలందరికీ పే స్కేల్‌ను తక్షణమే అమలు చేయాలని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలందరినీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో వయసుతో సంబంధం లేకుండా ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె చేపడతామని వీఆర్ఏల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కొమరగిరి కృష్ణ, కార్యదర్శి మానూరి సత్తిబాబు, కోశాధికారి మురా గంగరాజు, ఉపాధ్యక్షుడు ఖండవిల్లి బాలరాజు, కార్యవర్గ సభ్యులు దాసు, బూరా సత్తిబాబు, కుళ్ల రామకృష్ణ, బూరా చినబాబు, చినప్పారావు, ఇండుగబిల్లి నాని, అనిల్, కుమార్‌తో పాటు మండలంలోని పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ దొంగల అరెస్ట్

**--70.5 కిలోల రాగి వైర్ స్వాధీనం..**

**--నిందితులకు 14 రోజులు రిమాండ్**

**ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు, అన్నవరం, రౌతులపూడి పోలీస్‌స్టేషన్ల పరిధిలో రైతుల పంట పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి వైర్లను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను ఏలేశ్వరం పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 70.5 కిలోల ట్రాన్స్‌ఫార్మర్ రాగి వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 14వ తేదీన నర్సీపట్నం-ఏలేశ్వరం రహదారిలోని గ్రామ శివారు సత్తెమ్మతల్లి ఆలయం వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఏలేశ్వరం ఎస్ఐ రామలింగేశ్వరరావు వారిని విచారించగా ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి వైర్లను చోరీ చేస్తున్నట్లు గుర్తించారు. నిందితులను ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామానికి చెందిన పల్లా లోవరాజు (34), కొవ్వూరు రూరల్ మండలం వేములూరు గ్రామానికి చెందిన మంగిన అంజిత్‌కుమార్‌గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 70.5 కిలోల రాగి వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని ప్రత్తిపాడు సబ్‌జైలుకు తరలించినట్లు ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఎస్ఐ స్పష్టం చేశారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## శభాష్ ఎస్ఐ లోకేష్ కుమార్.. ఎస్పీ ప్రశంసలు

**అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు.. 21 కేజీల వెండి ఆభరణాల రికవరీ**



**కంబదూరు సెప్టెంబర్ :15(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం రాంపురం గ్రామ శివార్లలోని మారెమ్మతల్లి ఆలయంలో జరిగిన ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కేసును సవాల్‌గా తీసుకున్న ఎస్ఐ లోకేష్ కుమార్, సీఐ నీలకంటేశ్వర్ సమన్వయంతో దర్యాప్తు చేపట్టి అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు 21 కేజీల వెండి ఆభరణాలను రికవరీ చేశారు. కేసును వేగంగా ఛేదించి ఆలయ ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐ లోకేష్ కుమార్‌ను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో సమర్థంగా పనిచేస్తున్న ఎస్ఐ సేవలను ఎస్పీ ప్రశంసించారు.

## సత్యదేవ ఫ్రెండ్స్ సర్కిల్ గణనాథుడిని దర్శించుకున్న ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని టీచర్స్ కాలనీ నందు శ్రీ సత్యదేవ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు వినాయక మండపాన్ని సందర్శించారు. మండపానికి చేరుకున్న ఆర్ఎస్ఎస్ సేవకులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రొద్దుటూరు వారి శ్రీ శ్రీధర్ జువెలర్స్ యాజమాన్యం వితరణ చేసిన ఈ వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పూజా కార్యక్రమంలో పట్రా శ్రీనివాసులు,రాజశేఖర్ గౌడ్,జోజోడే కుమార్, చౌహన్ అంజి నాయక్, ప్రొద్దుటూరు వారి శ్రీధర్,పవన్,తలారి తులసి రామ్ తదితరులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు శ్రీ సత్యదేవ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో గణేష్ నిమజ్జన కేంద్ర పరిశీలన మైదుకూరు డీఎస్పీ



**పోరుమామిళ్ల సెప్టెంబర్ 15 (ప్రజాశక్తి నిధి)** పోరుమామిళ్ల పట్టణంలోని మలకతువ గణేష్ నిమజ్జన కేంద్రాన్ని మైదుకూరు డీఎస్పీ గారు, పోరుమామిళ్ల సీఐ మరియు ఎస్ఐలతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ఆదేశాలు:**

**అవాంఛనీయ సంఘటనలు నివారించడం:** నిమజ్జన ఘాట్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ట్రాఫిక్ మళ్లింపు:** నిమజ్జన ఊరేగింపుల సమయంలో వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు.

**సిబ్బందికి దిశానిర్దేశం:** నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.


**ఉత్సవ నిర్వాహకులకు, ప్రజలకు విజ్ఞప్తి:**

గణేష్ ఉత్సవ నిర్వాహకులు మరియు భక్తులు పోలీసుల సూచనలను, నిబంధనలను తప్పక పాటించాలని డీఎస్పీ గారు కోరారు. అందరి సహకారంతో వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఏలేశ్వరంలో ఇద్దరు ఎఫ్ఎంటీలపై సస్పెన్షన్ వేటు

## --ఆరోపణల నేపథ్యంలో విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఉత్తర్వులు

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లాలో ఏపీసీఎన్ఎఫ్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లపై సస్పెన్షన్ వేటు పడింది. ఏలేశ్వరం-2 యూనిట్‌కు చెందిన పి భాస్కరరావు, రమణయ్యపేట యూనిట్‌కు చెందిన కె రాజరత్నంను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు.వీరిపై అందిన ఆరోపణల నేపథ్యంలో సెప్టెంబర్ 6 నుంచి విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు మెమోలో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని తెలిపారు.కె రాజరత్నం నిర్వహిస్తున్న రమణయ్యపేట యూనిట్‌ను ఎం లక్ష్మణస్వామికి, పి. భాస్కరరావు నిర్వహిస్తున్న ఏలేశ్వరం-2 యూనిట్‌ను వి కృష్ణార్జునకు కేటాయించారు. సస్పెండ్ అయిన ఇద్దరు ఎఫ్ఎంటీలు తమ యూనిట్లకు సంబంధించిన పూర్తి బాధ్యతలను రిలీవర్లకు తక్షణమే అప్పగించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆదేశించారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎఫ్ఎంటీలు కేటాయించిన యూనిట్లలో ఏపీసీఎన్ఎఫ్ కార్యకలాపాలను కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.



DPMU-KKD-1/2026
Date: 06-09-2026

Office of the District Project Manager,
APCNF,
Kakinada.

Memo

Sub: Cadre – FMTs working in the Kakinada District – Sri K.Rajaratnam FMT Ramanayyapeta unit and P.BhaskarRao FMT Yelewaram 2 unit suspended until further orders– eg

Ref: - As the reports received on Sri K.Raja Ratnam FMT Ramanayyapeya Unit and P.Bhaskarrao FMT Yelewaram 2 unit.

*****

As per day Allegations received on Sri K. Rajaratnam FMT Ramanayyapeta and P.Bhaskar Rao FMT Yeleswaram were suspended from the working duty on the A. N.of 06-09- 2026. The working units of K.Rajaratnam allotted to M. Lakshman Swamy FMT and P.Bhaskarrao unit allotted to V. Krishnarjuna FMT. The suspended cadre are here by instructed to handover complete charge to the relievers immediately.

District Project Manager
APCNF
Kakinada

Copy to K.Rajaratnam and P.Bhaskar Rao
Copy to M.Lakshmanaswamy and V.Krishnarjuna with instructions to attend the allocated units and carry out the APCNf activities.

# గొల్లప్రోలు ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీలతో నేడు సమావేశం




**గొల్లప్రోలు, సెప్టెంబర్ 15:(ప్రజా జ్యోతి)** ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు గొల్లప్రోలు రూరల్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 15న డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, అలాగే రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డులపై ప్రచురించినట్లు పేర్కొన్నారు. జాబితాపై రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు, సూచనలు తెలుసుకునేందుకు సెప్టెంబర్ 16న ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గొల్లప్రోలు రూరల్ మండలానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని అధికారులు కోరారు.

# సోకులేరు వ్యూ పాయింట్‌లో విషాదం

## ఫొటోలు తీస్తుండగా నీటిలో మునిగి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



**మోతుగూడెం , సెప్టెంబర్ 15: ప్రజా జ్యోతి** పర్యాటకుల సందడితో కళకళలాడే సోకులేరు వ్యూ పాయింట్ వద్ద మంగళవారం విషాదం చోటుచేసుకుంది. చింతూరు మండలం చడలవాడ పంచాయతీ పరిధిలోని తులసీపాక గ్రామ సమీపంలో ఉన్న సోకులేరు వ్యూ పాయింట్ వద్ద ప్రమాదవశాత్తు నీటిలో మునిగి తెలంగాణకు చెందిన కోసూరు నీలేష్ (26) మృతి చెందాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న నీలేష్ తన స్నేహితులు మొహమ్మద్, హేమంత్‌లతో కలిసి మారేడుమిల్లి, పరిసర పర్యాటక ప్రాంతాల సందర్శనకు వచ్చాడు. మంగళవారం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో సోకులేరు వ్యూ పాయింట్‌కు చేరుకున్న నీలేష్, వాగులోని రాళ్ల మధ్య ఫొటోలు తీసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించింది. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది నీటి ప్రవాహంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై మోతుగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సెల్ఫీలు, ఫొటోల కోసం ప్రాణాలతో చెలగాటం వద్దు వర్షాకాలంలో వాగులు, జలపాతాలు, నదులు, ఇతర పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం నీటిలోకి దిగడం, జారుడుగా ఉండే రాళ్లపైకి వెళ్లడం, లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సరదా కోసం చేసే చిన్న నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పుగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు.

# మలేరియా-- డెంగ్యూ నివారణకు ముందడుగు

## శబరి కొత్తగూడెంలో క్రిమిసంహారక దోమతెరల పంపిణీ







**కూనవరం, సెప్టెంబర్ 15: ప్రజా జ్యోతి** మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక దోమల వ్యాధుల నియంత్రణకు ఆరోగ్యశాఖ చర్యలు ముమ్మరం చేసింది. పోలవరం జిల్లా కలెక్టర్, చింతూరు ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో, కూటూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర ఆధ్వర్యంలో కూనవరం మండలం కొండ్రాజుపేట సచివాలయం పరిధిలోని శబరి కొత్తగూడెం గ్రామంలో క్రిమిసంహారక దోమతెరలను పంపిణీ చేశారు.దోమతెరల వినియోగంతో వ్యాధులకు అడ్డుకట్ట మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఈ ఏడాది ఏప్రిల్‌లో తొలి విడత దోమతెరల పంపిణీ పూర్తి చేసిన అధికారులు, ప్రస్తుతం రెండో విడతలో భాగంగా శబరి కొత్తగూడెం గ్రామంలో దోమతెరలను అందజేశారు. ప్రతి కుటుంబం దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని, ముఖ్యంగా రాత్రివేళల్లో దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సిబ్బంది సూచించారు.దోమల నియంత్రణతోనే మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని గణనీయంగా అరికట్టవచ్చని అధికారులు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి పాయం రంగమ్మ, వెలుగు సీసీ సుధాకర్, వీఓటీ జయమ్మ, వీఓఏ దుర్గ, ఆరోగ్య సిబ్బంది ఎం.టీ.ఎస్ రాజేష్, హెల్త్ అసిస్టెంట్ అర్జున్, ఏఎన్ఎంలు హేమలత, కవిత, ఆశా వర్కర్లు కరుణశ్రీ, రాజమ్మ, విజయతో పాటు స్థానిక పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదర్ష్ కళాశాలలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు





## -- సాంకేతిక రంగ అభివృద్ధికి విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం: డైరెక్టర్ బుర్రా అఖిలేష్

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్ష్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ ఇంజినీరింగ్ రంగానికి విశిష్ట సేవలందించిన భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న విశ్వేశ్వరయ్య చిత్రపటానికి కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎన్ రాజశేఖర్ మరియు అధ్యాపక బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్ మాట్లాడుతూ, దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. నాటి కాలంలోనే ఇంజినీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య చూపిన ప్రతిభ, అందించిన సేవలు నేటి యువతరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఇంజినీర్స్ డే సందర్భంగా కళాశాలలోని సీనియర్ ఇంజినీరింగ్ అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. విద్యార్థులను ఉత్తమ ఇంజినీర్లుగా తీర్చిదిద్దడంలో వారు చేస్తున్న కృషిని అభినందిస్తూ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎన్ రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకుఎకరాకు 50,000 నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐజాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ,



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 14** ప్యాపిలి మండలంలో సోమవారం రైతులను దగ్గరకు వెళ్లి పంట పొలాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు, సందర్భంగామాట్లాడుతూ తీవ్ర వర్షాభావం, ఎల్ నినో ప్రతికూల ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, సాగు చేసిన పంటలన్నీ కళ్ల ముందే ఎండిపోతుంటే రైతాంగం కంటనీరు పెడుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారువిత్తు నాటిన దగ్గర నుండి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, పంట చేతికొస్తుందన్న ఆశతో ఉన్న రైతులకు ఎల్ నినో చావుదెబ్బ తీసిందన్నారు. ఎండిపోయిన పొలాలను చూస్తూ, దిక్కుతోచని స్థితిలో రైతులు విచారంతో ఇళ్లకు తిరిగి వెళ్తున్న దృశ్యాలు గుండెలను పిండివేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వానికిప్రధాన అంశాలను డిమాండ్ చేశారు,ఎల్ నినో ప్రభావంతో పంటలు కోల్పోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50,000 చొప్పున పరిహారం తక్షణమే విడుదల చేయాలి.కరువు మండలాలుగా ప్రకటన, వర్షాభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి, ఎన్యూమరేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.రుణమాఫీ ఉపాధి హామీ: రైతుల వ్యవసాయ రుణాలను రద్దు చేయడంతో పాటు, ఉపాధి హామీ కూలీలకు పనిదినాలను పెంచి ఆదుకోవాలి.తాగునీరు,పశు గ్రాసం: గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమవుతున్న తాగునీటి ఎద్దడిని నివారించి, పశుగ్రాస కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు భరోసా ఇవ్వకపోతే సీపీఐ ఆధ్వర్యంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య రాధాకృష్ణ. భార్గవ్. రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు. మండల కార్యదర్శి మహేష్. పట్టణ కార్యదర్శి వెంకటేష్ చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శిరాంమోహన్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు ఆటో యూనియన్, హమాలీ సంఘము నాయకులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు,

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి



**వేలేరుపాడు : 15 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రకాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )**మండలానికి చెందిన నిరుపేదలైన వేల్పూరి జయరాజు, మెండెం రాములుకి శస్త్ర చికిత్సల అవసరాలకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సారె బాబ్జి ఆధ్వర్యంలో భాదిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, చెక్కులు అందుకున్న భాధితులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసారు, ఇది మంచి ప్రభుత్వం అని చేతలలో చేస్తున్నారని,ఇటువంటి సహాయాలు ఈ కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నాం గతం ప్రభుత్వం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం లో విఫలమయ్యారని, ప్రతి పేదవాడు ఆరోగ్యం విషయం లో భయపడనవసరం లేదు అన్నారు. కూటమి ప్రభుత్వం ఉండగా పేదవారికి భయం లేదని కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు, ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు బద్దుల శివరామ్ ప్రసాద్, జనసేన ప్రధాన కార్యదర్శి కుడియం భాను, జనసేన కార్యదర్శి సవలం వంశీ, టీడీపీ నాయకులు ఉపాధ్యక్షులు కురిమెళ్ల కృష్ణ, కరుటూరి రాధా కృష్ణ, రుద్రమకోట టీడీపీ నాయకులు బాబ్జి,,అమరవరపు వెంకన్న,ఐటీడీపి అధ్యక్షులు ఎం డి నఖీమ్, ఎండీ నయీామ్, పూనెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం ఘనంగా జరిగింది

**వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్ గారి ఆధ్వర్యంలో**

**వెల్దుర్తి సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** వెల్దుర్తి లో 6 వ సెంటర్ ఒ రామళ్లకోట సెక్టార్ బుక్కాపురం గ్రామంలో 1. 2. సెంటర్లో నందు 9వ జాతీయ పోషణ మాసం మన బాధ్యత కార్యక్రమాన్ని సిడిపిఓ లుక్ సార్ గారు, సూపర్వైజర్ శ్రీదేవి విచ్చేసి గర్భవతులు బాలింతలు ఏడు నెలల నుంచి మూడు సంవత్సరం లోపల పిల్లల తల్లులు,మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు ఆహార వైవిధ్యము మరియు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలపై జాతీయ కమ్యూనికేషన్ ప్రచారము పోషణ మేల మరియు వంటకాల ప్రదర్శనలు మరియు ప్రాంతీయ వంటకాల ప్రచారము అంగన్వాడీ కేంద్రాలలో తాజాగా వండి వేడి భోజనము 3 నుండి 6 సంవత్సరాల లోపల పిల్లలకు ప్రచారము వారాంతపు హెచ్ సి ఎం మెనో రొటేషన్ టి హెచ్ ఆర్ వంటకాల ప్రదర్శన ఎస్ ఎన్ పి మెనూ ప్రదర్శన అంగన్వాడి మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు అంగన్వాడీ కేంద్రాలలో భోజన నిర్వహణ పోషణ ఛాంపియన్ పోషణ ప్రారంభ ప్రేరణ మరియు బాలల అభివృద్ధి కోసం విద్యా విహెచ్ఎస్ఎన్డీలలో అభివృద్ధి ఆలస్యాల ఉన్న పిల్లల రెఫెరల్ ఈసీసీఈ దినోత్సవాల నిర్వహణ ప్రారంభ బాలల సంరక్షణ మరియు అభ్యాసం కొరకు కమ్యూనిటీ భాగస్వామ్యం ఉండాలని బయట చిన్నారుల ఎత్తుకు అనువైన అద్దాల



ఏర్పాటు వంటి చిన్న విస్తృత కార్యక్రమాలు గురించి చెప్పడం జరిగినది అలాగే ప్రధానమంత్రి మాతృ వందనా యోజన మాతృ ఆరోగ్యం కోసం నగదు బదిలీలు బియ్యం ప్రారంభం చేశారు ఈ పథకము అమలవుతూ లబ్ధిదారులకు చేరుతున్నాయి పౌర అవగాహన ప్రచారము పి ఎం ఎం వి వై టూల్ కిట్ విడుదల చేయడం జరిగింది వీటన్నింటిని సిడిపిఓ గారు తల్లులకు వివరించడం జరిగినది. అదేవిధంగా ఏఎంసి,కమిటీ సభ్యుల ఆశా వర్కర్స్ సమావేశం పిల్లలపై ఎలాంటి అవగాహన ఉండాలి అని వారికి వివరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ శ్రీదేవి కార్యకర్తలు వరలక్ష్మి సుజాత మౌలాలమ్మ ఆయాలు ఆశా వర్కర్ షమీనా బేగం 2,గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు ఈ



కార్యక్రమంలో పాల్గొని తొమ్మిదవ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది

## మంత్రాలయంలో నాలుగు మండలాల స్థానిక ఎన్నికల లో గెలుపు లక్ష్యంగా ముందుకు సాగాలని

## మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ,కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి పిలుపు







**కౌతాళం,సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో నీలకంఠేశ్వర స్వామి కల్యాణ మండపం నందు మంత్రాలయం శాసనసభ్యులు, వై.బాలనాగిరెడ్డి,కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,స్థానిక సంస్థల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వైఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తల సమన్వయమే ధ్యేయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం సమష్టిగా పోరాడి విజయం సాధించాలి.విస్తృత స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. చంద్రబాబు పాలన అంటేనే కుట్రలు,కుతంత్రాలు వైఎస్సార్సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసి, అధికార బలం, పోలీసుల బల ప్రయోగం ఉపయోగించి ఎన్నికలు చేయాలని చూస్తున్నారు.కూటమి వేధింపులకు భయపడేది లేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూఅధైర్యపడాల్సిన అవసరం లేదు నేను మన నాయకత్వం తోడుగా వుంటుంది.ఇకపై నియోజకవర్గంలో మండలాల వారీగా పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తాం.నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కేడర్‌ను సమాయత్తం చేసి, ఒక నిర్ణయంతో,పటిష్టమైన ప్రణాళిక మరియు దిశను నిర్దేశించుకుని ముందుకు వెళ్లడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలు, విధానాలు మరియు అభిప్రాయాలను ఇప్పటికే పార్టీ శ్రేణులందరికీ స్పష్టంగా తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని,ఎన్నికల్లో అందరూ సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు విశేషంగా తరలిరావడం సంతోషదాయకమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునకు ఒక్క చిన్న మెసేజ్ తో విపరీతమైన స్పందన వచ్చిందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.టీడీపీ ఆగాడాలను వైఎస్సార్సీపీ గుండెధైర్యంతో ఎదుర్కొంటుందని అధికార పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అధికారులు అండదండలతో పోలీసుల బలంతో ఎన్నికలు చేయాలని చూస్తుందని దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమిష్టిగా ఎదుర్కొంటుందని అన్నారు.ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలతో ప్రజలను మోసం చేశారని ప్రస్తుత పాలనలో సాగునీరు, తాగునీరు లేక కరువుతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు.అభివృద్ధి, సంక్షేమం అన్నీ మరుగనపడి కేవలం రాజకీయ విమర్శలకే ప్రాధాన్యమిస్తున్నా రని వై.బాలనాగిరెడ్డి గారు మండిపడ్డారు. కూటమి నాయకుల అక్రమాలను, అన్యాయాలను వైఎస్సార్సీపీ కేడర్ పూర్తి గుండె ధైర్యంతో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని ,నేటి సమావేశానికి శ్రేణులు తరలివచ్చిన తీరే దానికి నిదర్శనమని అన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారంటేనే కుట్రలు, కుతంత్రాలకు తెరలేపుతారని వై.ప్రదీప్ రెడ్డి ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తు న్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో నామినేషన్లు వేసే సమయం లో లేనిపోని అడ్డంకులు సృష్టించి తప్పుడు వ్యవహారాలు చేస్తారని నాయకులు కార్యకర్తలు బహు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల్లో వైఎస్సార్సీపీకి ఉన్న ఆదరణను, నమ్మకాన్ని తగ్గించలేరని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామని.. కేసులు ,అక్రమ అరెస్టులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చంద్రబాబు వైఫల్యాలను ఎండగడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.వైఎస్సార్సీపీ కార్యకర్తలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని,పార్టీ యంత్రాంగం మరియు నాయకత్వం అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వై.బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు.

# ఏలేశ్వరంలో రూ.72.5 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శ్రీకారం

### --జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీతో కలిసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

### --ఎమ్మెల్యే సత్యప్రభకు,బాబీకు స్వాగతం పలికిన బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో రూ. 72.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ)తో కలిసి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఏలేశ్వరం పట్టణ కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభకు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని పల్లపు వీధి రామాలయం సమీపంలో,ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు కప్పల చెరువు వద్ద బరియల్ గ్రౌండ్ రక్షణ గోడ నిర్మాణ పనులను ఎమ్మెల్యే సత్యప్రభ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో గత రెండేళ్ల కాలంలో సుమారు రూ.5 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తనకు అండగా నిలుస్తూ చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ సహకారంతో ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పట్టణ నాయకులు ఆలమండ చలమయ్య, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,రుచి రమేష్,మామిడి లలిత,గట్టెం వెంకటరమణ,ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,కోణాల వెంకటరమణ, పలివెల వెంకటేష్, బంక కోదండరామ్,బుగత శ్రీను,పెంద్ర శ్రీను,సామంతుల గోపి,రాముడు చిన్న,కరోతు గాంధీ,కోట్ల కృష్ణ,పతివాడ అఖిలేష్,శశి స్వామి, తదితరులతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీలో 20,846 మంది ఓటర్లు: మహిళలదే పైచేయి



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలైంది. రానున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు ఓటర్ల తుది వివరాలను సిద్ధం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 23 వార్డుల్లో 20,846 మంది ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసారి ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఆధిక్యంలో ఉండటం విశేషం. మొత్తం ఓటర్లలో మహిళలు 10,470 మంది ఉండగా, పురుషులు 10,376 మంది ఉన్నారు.బీసీ ఓటర్లు: 4,339,ఎస్సీ ఓటర్లు: 2,685,ఎస్టీ ఓటర్లు: 46,ఇతరులు 13,776, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు షెడ్యూల్ ప్రకారమే గొల్లప్రోలు మున్సిపాలిటీలోని 23 వార్డులకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లు , ఓటర్ల జాబితా ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని కమిషనర్ స్పష్టం చేశారు.

## సచివాలయం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న దత్తు కి పరామర్శ.

**ఆంధ్రప్రదేశ్ సగర ప్రభుత్వ, పెన్షనర్ సంఘం మరియు ప్రైవేట్ సంఘాలు.**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి లో కాపురం ఉంటున్న దత్తు విద్యుత్ శాఖ లో వంకరాజు కాల్వ లో పనిచేస్తూ ప్రమాదం సంభవించి ఇంట్లో ఉన్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ మరియు ప్రైవేట్ సంఘాలు వెంగమానాయుడు కాలనీ లో ఉన్న దత్తు ను ఇంట్లో పరామర్శించి కోలుకోవాలని అందరు కోరారు. ఈ కార్యక్రమం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క కృష్ణ మూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర సంఘం ఉపాధ్యక్షులు లీలా మనోహర్,జిల్లా అధ్యక్షులు మారుతీ ప్రసాద్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మల్లికార్జున, విమల, జిల్లా ఉపాధ్యక్షులు శాంతి, సహాయ కార్య దర్శి ప్రకాష్, ఈసీ మెంబెర్ మల్లి కార్జున, హరిబాబు, జిల్లా కమిటీ సభ్యులు యు. రామాంజినేయులు పాల్గొన్నారు.

## సాగైనా ప్రతి పంటకూ ఈ కే వై సి



**వెల్దుర్తి సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) మండలంలోని** రైతులు సాగు చేసిన ప్రతి పంట నమోదు చేసుకొని తప్పనిసరిగా ఈ కే వై సి చేయించుకోవాలని మల్లేపల్లి మరియు బొమ్మిరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమములో ఏడిఏ పత్తికొండ మోహన్ విజయ్ కుమార్ గారు రైతులను కోరారు.పంటలకు భీమా కట్టి ఈ కే వై సి చేయించుకోకపాతే పంటల భీమా పథకము వర్తించదు. రైతులే స్వయంగా ఈకేవైసీ చేసుకోవచ్చని రైతులకు తెలియజేసారు.రైతు సోదరులు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఈ కే వై సి చేయించుకోవాలి. భవిష్యత్తులో రైతులకు పంట నష్ట పరిహారం లేదా పంటల బీమా మంజూరవ్వాలంటే సాగు చేసి నమోదైన ప్రతి పంటకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి ఎల్నినో ప్రభావమునకు గురైన ప్రత్తి, ఆముదము మరియు కంది పంటలను ఏడిఏ పత్తికొండ వారు పరిశీలించడం జరిగింది హాజరైన అధికారులు శ్రీ మోహన్ విజయ్ కుమార్ గారు,ఏ డి ఏ పత్తికొండ ఆర్ అక్బర్ బాషా,మండల వ్యవసాయ అధికారి,వెల్దుర్తి ఏ ఈ ఓ అజయ్ భార్గవ్,ఆర్ ఎస్ కె.ఇంచార్జ్ వారు ప్రమీల శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా కాంగ్రెస్ ఫౌండేషన్ డే వేడుకలు

**మహిళలపై దాడులను సహించం ఎంతవరకైనా పోరాడుతాం**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత**



**కర్నూలు సెప్టెంబరు 15 ( ప్రజా జ్యోతి )** స్టాఫ్ రిపోర్టర్ కర్నూలు: జాతీయ మహిళా కాంగ్రెస్ ఫౌండేషన్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మీసాల సుమలత మాట్లాడుతూ,భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి మహిళా కాంగ్రెస్ విభాగం ఎంతో కీలకమైనదని అన్నారు. మహిళల హక్కులు, సాధికారత,సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.దేశంలో మహిళలకు రాజకీయ, సామాజిక,ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి,ప్రజా సమస్యలపై మహిళల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీమహిళాజిల్లా. నాయకురాలు శ్రీమతి.భాగ్యలక్ష్మి,రామేశ్వరీ, శిరీష,లక్ష్మీదేవి,మీనాక్షి, నర్సమ్మ,మద్దమ్మ మొదలగు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల దశలో హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి



**రామాపురం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు నందు జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపిశాక్స్) సలహా ఆదేశాల మేరకు పి.సి.ఎస్.ఎస్.--టి.ఐ. ఎన్‌జీవో ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.మస్తాన్ వలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్ డబ్ల్యూ విజయలక్ష్మి, నరసమ్మ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్ టి ఐ), వాటి నివారణ, కండోమ్ ఉపయోగం, హెచ్ ఐ వి (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017, ఏఆర్ టి మందులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు మరియు టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ ఐ వి పై సరైన అవగాహన కలిగి, అపోహలు మరియు వివక్షను దూరం చేయడంలో యువత ముందుండాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి నివారణ కార్యక్రమాల్లో 95-95-95 లక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ ఐ వి స్థితి గురించి అవగాహన కల్పించడం, హెచ్ ఐ వి పాజిటివ్‌గా గుర్తించబడిన వారిలో 95 శాతం మందికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందిలో వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ విజయలక్ష్మి, నరసమ్మ పిఈ నాగవేణి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి వర్షాలు రావాలని కోరుతూ ప్రజలు రైతులు ప్రత్యేక పూజలు



**ప్యాపిలి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి న్యూస్):** ప్యాపిలి మండలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో వినాయకుని మండలం ప్రజలు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక వినాయక మండపంలో రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ స్వామివారికి అభిషేకాలు, గరిక పూజ చేశారు. వినాయకునికి 21 రకాల పత్రాలతో పూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా వర్షాలు లేక పంటలు, బోర్లు, బావులు ఎండిపోయాయని, వినాయకుడు వద్ద తమ మొర ఆలకించి వర్షాలు కురిపించాలని వేడుకుంటున్నామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి ప్రత్యేక పూజలు



**(ప్రజాజ్యోతి న్యూస్): సెప్టెంబర్15** చిప్పగిరి మండలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో వినాయకుని మండలం ప్రజలు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక వినాయక మండపంలో రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ స్వామివారికి అభిషేకాలు, గరిక పూజ చేశారు. వినాయకునికి 21 రకాల పత్రాలతో పూజ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా వర్షాలు లేక పంటలు, బోర్లు, బావులు ఎండిపోయాయని, వినాయకుడు వద్ద తమ మొర ఆలకించి వర్షాలు కురిపించాలని వేడుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామల పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. రిపోర్టర్ వీరేష్

## ప్రజా ఇంజనీర్ గొప్ప మేధావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి



**కర్నూలు సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ) స్టాఫ్ రిపోర్టర్** కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో, మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర జయంతిని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా,జనవిజ్ఞాన వేదిక నగర అధ్యక్షులు అజయ్ ఆధ్వర్యంలో,ముఖ్యఅతిథిగా ప్రజాశక్తి మేనేజర్ నరసింహ గారు,మాట్లాడుతూ,మానవ ప్రగతి ప్రస్థానంలో ఇంజనీర్ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ఆనకట్టలు డ్యాములు, రైల్వే వంతెనలు, సొరంగ మార్గాలు, రహదారులు. ఇలా ఎన్నింటినో ఇంజనీరింగ్ నిపుణులు తమ అసాధారణ ప్రజలతో సాధించగలిగారని అలాంటి వారిలో భారతజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగా అభివర్ణించారు. విశిష్ట అతిథి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు.బి.డి సుధీర్ రాజు.మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య గారు,ఇంజనీర్ గా మన దేశ ఖ్యాతిని నలు దిక్కులుగా చాటారని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ గారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు. నాగేష్ గారు మరి సోషల్ మీడియా ఇన్చార్జి,ఎలాగువేరా మరియు జనవిజ్ఞాన కార్యదర్శి రాజేష్ గారు,మరియు డాక్టర్ బోరెల్లి పూజిత.జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు, జయరాజు సార్ గారు. కర్నూల్ నగర కార్యదర్శిలు,తిమోతి రాజు ,భాస్కర్ సతీష్ మరియు అమర్, ఓర్వకల్ నగర కమిటీ కార్యదర్శులుదీ. శ్యామ్, రాజశేఖర్,నగర జె వి వి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు కార్తీక మాసం భక్తులు సౌకర్యార్థం ఉద్యోగులతో సమీక్ష నిర్వహించిన అన్నవరం దేవస్థానం ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు





**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానం కార్తీక మాస గిరి ప్రదక్షిణ, సత్య రథం రాకపోకల దృష్ట్యా బెండపూడి వద్ద రహదారిని పరిశీలించిన అన్నవరం దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి నల్లం సూర్య చక్రధర్ రావు గారు త్వరలో రాబోతున్న పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి గిరి ప్రదక్షిణ, ఉత్సవ సత్యరథం సులభంగా సాగిపోయేలా బెండపూడి వద్ద ఉన్న రోడ్డు మార్గాన్ని ఈ రోజు శ్రీ కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్యచక్రధరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్తీక మాసంలో గిరి ప్రదక్షిణకు విచ్చేసే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. సత్య రథం రాకపోకలకు రోడ్డు మార్గంలో ఎటువంటి అవరోధాలు, గుంతలు లేకుండా త్వరిత గతిన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల భద్రత, ట్రాఫిక్ నివారణ మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

## సామాన్యుడి అవతారంలో ఎమ్మార్వో కార్యాలయానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**-పేదలకు అందుతున్న రెవెన్యూ సేవలపై ఆరా-**
**-అధికారుల పనితీరును దగ్గరుండి పరిశీలించిన ఎమ్మెల్యే-**
**-అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే-**



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):-** ప్రజలకు ప్రభుత్వ సేవలు ఏ విధంగా అందుతున్నాయి. అధికారులు ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటనే విషయాలను తెలుసుకునేందుకు మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సామాన్యుడి అవతారంలో బుట్టాయగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా సాధారణ వ్యక్తిలా కార్యాలయంలోకి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడికి వచ్చిన ప్రజలతో కలిసి కార్యాలయంలో సుమారు ఒక గంట పాటు తిరుగుతూ రెవెన్యూ సేవలు అందుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందాల్సిన ఆదాయ,కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు, భూములకు సంబంధించిన రెవెన్యూ సేవలు,ఇతర ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా? లేదా? అనే విషయాలపై ఆరా తీశారు. కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ప్రజలతో వ్యవహరిస్తున్న తీరును కూడా దగ్గరుండి గమనించారు. సాధారణ ప్రజల మాదిరిగా కార్యాలయంలో కొంతసేపు వేచి ఉండటంతో పాటు తమ పనుల కోసం వచ్చిన ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. అన్ని రికార్డులు ఉన్నా కొన్ని పనులను చేయడంలో అలసత్వం వహించినందుకు అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవంగా స్పందించి,వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే స్వయంగా సామాన్యుడి మాదిరిగా కార్యాలయాన్ని సందర్శించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య తీర్చండి

ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి



**వీరబల్లి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** మండలంలో గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు తీర్చాలని అధికారులను మండల ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన పరిపాలన కాలములో ఐదేళ్లు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పరిపాలన కొనసాగించారు ఆఖరి సమావేశమైన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యల తీర్చుటకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మండలంలో త్రాగునీరు 6 సమస్యతో పలు గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలు తీర్చాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీటీసీలను మాజీ సర్పంచులను ఆయన సన్మానించడం జరిగింది. సర్పంచులు ఎంపీటీసీలు కలిసి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు కలిసి ఎంపీపీ రాజేంద్ర నాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. గత ఐదేళ్ల నుండి నేటి వరకు తన పరిపాలన కాలంలో ప్రజలు ఎటువంటి సమస్యలు రాకుండా పరిపాలన కొనసాగించినందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌస్ భాష, పూర్వపు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, జడ్పిటి సభ్యులు శివరాం గౌడ్, వైయస్ఆర్ సీపీ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి వీరనాగిరెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నరేష్ స్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, మండల అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గణనాథుడిని దర్శించుకున్న నల్లేరు విశ్వనాథరెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని గాంధీ నగర్ (బుల్లెట్ సుబ్బారెడ్డి వీధి)లో ప్రతిష్టించిన వినాయక స్వామిని మంగళవారం వైఎస్సార్‌సీపీ బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీనగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు విశ్వనాథరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరుని చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. లంబోదరుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదేశాల అమలులో వేగం అభివృద్ధిలో అన్నమయ్యకు అగ్రస్థానం

**కలెక్టర్ల సమావేశం ఆదేశాలపై అధికారులతో కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష**



**మదనపల్లె, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలు, సూచనలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో శాఖల వారీగా చర్చించిన అంశాలు, ముఖ్యమంత్రి నిర్దేశించిన కార్యాచరణ, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ల సమావేశం డే--1, డే--2లో శాఖల వారీగా ఇచ్చిన ఆదేశాల అమలులో ప్రస్తుత పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖకు సంబంధించిన యాక్షన్ పాయింట్లను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా, జిల్లాలో మంత్లీ ఎకనామిక్ రిపోర్టులో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం, అలాగే కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో జిల్లా పనితీరు గణనీయంగా మెరుగుపడటంతో పాటు నాన్-కీ ఖూ×ంలో రాష్ట్రంలోని టాప్--4 జిల్లాల్లో స్థానం సాధించడం పట్ల కలెక్టర్ నిశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పనితీరులో ఈ మార్పు అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేస్తున్న కృషికి నిదర్శనమని కలెక్టర్ అధికారులను అభినందించారు. అన్నమయ్య జిల్లాను అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక ప్రగతి తదితర అన్ని రంగాల్లో మరింత ముందంజలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలుపై శాఖల వారీగా నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌గా ఏడాది ప్రస్థానం అధికారుల శుభాకాంక్షలు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా నిశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరించి నేటికి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో అధికారులు, సిబ్బంది అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందిస్తూ, ఇదే సమన్వయం, అంకితభావంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ వెంకటేష్, ఆర్డీవోలు శ్రీనివాస్, విజయలక్ష్మి, ఎస్డీసీలు చంద్రశేఖర్ రెడ్డి, మాధవ కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి అభివృద్ధికి! మంత్రి మండిపల్లి మాస్టర్ ప్లాన్!!

### రాయచోటి మున్సిపాలిటీలో రూ.10.84 కోట్ల విలువైన 68 అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఒకే విడతలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, డివైడర్ల అభివృద్ధి

### బుధవారం పలు ప్రాంతాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమిపూజ

**రాయచోటి, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక చొరవతో మాస్టర్ ప్లాన్ ద్వారా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. మున్సిపాలిటీ చరిత్రలో ఒకే విడతలో ఇంత పెద్ద మొత్తంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం విశేషంగా నిలవనుంది.మొత్తం రూ.10.84 కోట్ల అంచనా వ్యయంతో 68 అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు, టెండర్ ప్రక్రియ పూర్తికాగా, పనులు కేటాయింపు దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలు ప్రాంతాల్లో భూమిపూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు.పట్టణ ప్రజల మౌలిక వసతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు, మధ్య డివైడర్లు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు.

బుధవారం భూమిపూజ చేసే పనులు

**ఉదయం 9:30 గంటలకు -- రాయుడు కాలనీ:**
రూ.30 లక్షల అంచనా వ్యయంతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ.

**ఉదయం 10:00 గంటలకు -- వినాయక నగర్:**
చిత్తూరు--మదనపల్లె రింగ్ రోడ్డు వద్ద రూ.16.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ. ఉదయం 11:00 గంటలకు -- కృష్ణాపురం, సుద్దలవాండ్లపల్లి రోడ్డు:
రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
ఉదయం 11:30 గంటలకు -- తిరుపతి నాయుడు కాలనీ:
రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
మధ్యాహ్నం 12:00 గంటలకు -- చిత్తూరు మెయిన్ రోడ్డు నుంచి ఎస్.టి. కాలనీ వరకురూ.16.76 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
మధ్యాహ్నం 12:30 గంటలకు -- కొత్తపేట, వి.ఆర్. స్కూల్ స్ట్రీట్:
రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
మధ్యాహ్నం 1:00 గంటలకు -- కే. రామాపురం, వినాయక నగర్:
రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
మధ్యాహ్నం 1:30 గంటలకు -- లక్ష్మీపురం రూ.90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.
మధ్యాహ్నం 2:00 గంటలకు -- ఇందిరమ్మ కాలనీ:
రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ.

**రూ.10.84 కోట్లతో 68 పనులు -- పూర్తి వివరాలు:-**

1. ఎస్.టి. కాలనీలో శ్రీ భవాని ఆటో ఫైనాన్స్ ఏజెన్సీ నుంచి నసీర్ వాటర్ ప్లాంట్, ఆర్.ఎం.సి. నం.19/67, చిత్తూరు మెయిన్ రోడ్డు వరకు పైప్‌లైన్ -- రూ.16.77 లక్షలు
2. ప్రకాశ్ నగర్‌లో సీసీ రోడ్డు నుంచి డోర్ నం.51/142-23-జ-1 వరకు పైప్‌లైన్ -- రూ.9 లక్షలు
3. మదరసా వీధి వద్ద ఎన్‌హెచ్-40 నుంచి తానా సర్కిల్ వరకు 1200 మి.మీ. సీసీ కాలువ -- రూ.25 లక్షలు
4. హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద ఎన్‌హెచ్-40 నుంచి మదరసా వీధి వరకు 1200 మి.మీ. సీసీ కాలువ -- రూ.22 లక్షలు
5. ఎం.ఈ.పి.ఎం.ఏ కార్యాలయం నుంచి రాయచోటి బస్‌స్టాండ్ వరకు 600 మి.మీ. సీసీ కాలువ -- రూ.18 లక్షలు
6. మాస్టర్ వీధిలో బాలాజీ బేకరీ వద్ద నుంచి డోర్ నం.51/141-5 వరకు పైప్‌లైన్ -- రూ.8 లక్షలు
7. సరోజమ్మ వీధి, రెడ్డీస్ కాలనీలో పైప్‌లైన్ -- రూ.7.50 లక్షలు
8. సీకృతుల్లా కాలనీలో రాయుడు కాలనీ ఈఎల్ఎస్ఆర్ నుంచి మదనపల్లె మెయిన్ రోడ్డు వరకు పైప్‌లైన్ -- రూ.8 లక్షలు
9. మసాపేటలో అయ్యవారయ్య పెట్రోల్ బంక్ నుంచి శ్రీనివాస ఐటీఐ కళాశాల ఎదురుగా పైప్‌లైన్ -- రూ.10 లక్షలు
10. కొత్తపల్లి-2, అలీమాబాద్ వీధిలో 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.3.40 లక్షలు
11. రెడ్డీస్ కాలనీ, సరోజమ్మ వీధిలో 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.4 లక్షలు
12. మహబూబ్ బాషా వీధిలో పైప్‌లైన్ -- రూ.10 లక్షలు
13. సీసీ రోడ్డు నుంచి డోర్ నం.37/204 వరకు పైప్‌లైన్ -- రూ.10 లక్షలు
14. కృష్ణాపురం, సుద్దలవల్లపల్లి రోడ్డులో శ్రీ రాజు సీబీఎస్ఈ స్కూల్ సమీపంలో పైప్‌లైన్ -- రూ.39 లక్షలు
15. కృష్ణాపురంలోని పలు వీధుల్లో పైప్‌లైన్ -- రూ.15 లక్షలు
16. కృష్ణాపురం, శ్రీ లక్ష్మీ పీరయ్య వీధిలో సీసీ కాలువ -- రూ.4 లక్షలు
17. కృష్ణాపురంలో సురేష్ ఐ క్లినిక్ సమీపం నుంచి పైప్‌లైన్ -- రూ.31.96 లక్షలు
18. బోస్ నగర్ మెయిన్ రోడ్డులో 160, 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.8 లక్షలు
19. జగదాంబ సెంటర్‌లో 160 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.10 లక్షలు
20. రామాపురం మెయిన్ రోడ్డులో 160, 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.19 లక్షలు
21. దూళ్లవారిపల్లి మెయిన్ రోడ్డులో 200 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.19.60 లక్షలు
22. రామలక్ష్మమ్మ వీధిలో 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.8 లక్షలు
23. గున్నికుంట్ల మెయిన్ రోడ్డులో 160, 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.25 లక్షలు
24. కృష్ణాపురంలో 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.5.92 లక్షలు
25. కృష్ణాపురంలో కోడి శ్రీను ఇంటి నుంచి మదనపల్లె రోడ్డు వరకు పైప్‌లైన్ -- రూ.8.40 లక్షలు
26. వినాయక నగర్‌లో విజయ భాస్కర్ ఇంటి నుంచి రింగ్ రోడ్డు వరకు పైప్‌లైన్ -- రూ.16.10 లక్షలు
27. కృష్ణాపురంలో సుబ్బయ్య మటన్ షాప్ నుంచి గంగమ్మ ఆలయం పరిసరాల వరకు పైప్‌లైన్ -- రూ.22.10 లక్షలు
28. అంబేద్కర్ కాలనీ (శ్రీరామ్ నగర్)లో పైప్‌లైన్ -- రూ.11.22 లక్షలు
29. ఎస్.ఎన్. కాలనీలో సబ్‌స్టేషన్ ఎదురుగా పైప్‌లైన్ -- రూ.10 లక్షలు
30. ఎస్.ఎన్. కాలనీలో పైప్‌లైన్ -- రూ.11 లక్షలు
31. రాయుడు కాలనీలో వైఎస్సార్ విగ్రహం నుంచి మదనపల్లె బైపాస్ వరకు 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.10 లక్షలు
32. మల్లి వీధిలో పైప్‌లైన్ -- రూ.12 లక్షలు
33. రామాపురం, వినాయక నగర్‌లో పైప్‌లైన్ -- రూ.15 లక్షలు
34. రామాపురం, అక్షర స్కూల్ వీధిలో పైప్‌లైన్ -- రూ.5 లక్షలు
35. రామాపురం, వినాయక నగర్‌లో 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.6 లక్షలు
36. మదనపల్లె మెయిన్ రోడ్డులో మెయిన్ రాజు స్కూల్ నుంచి ఫైవ్ స్టార్ పైప్స్ ఫ్యాక్టరీ వరకు హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.39.50 లక్షలు
37. కృష్ణాపురంలో అంబేద్కర్ కాలనీ ప్రవేశ ద్వారం వరకు హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.9 లక్షలు
38. కొత్తపేట మెయిన్ రోడ్డులో హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.15.70 లక్షలు
39. మదనపల్లె మెయిన్ రోడ్డులో హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.13.77 లక్షలు
40. మోర్ సూపర్ మార్కెట్ నుంచి బీఎంఆర్ హోటల్ వరకు 250 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.17 లక్షలు
41. రమేష్, నాగయ్య, మల్లి వీధుల్లో 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.4 లక్షలు
42. 19వ వార్డులో సీసీ రోడ్డు -- రూ.30 లక్షలు
43. వీఆర్ స్కూల్ వీధిలో సీసీ రోడ్డు -- రూ.15 లక్షలు
44. శ్రీరామ్ నగర్ కాలనీలో పైప్‌లైన్ -- రూ.15 లక్షలు
45. మాస్టర్ వీధిలో బాలాజీ బేకరీ వద్ద పైప్‌లైన్ -- రూ.5 లక్షలు
46. 22వ వార్డులో పైప్‌లైన్ -- రూ.9.20 లక్షలు
47. బోస్ నగర్‌లో సీసీ రోడ్డు -- రూ.13.50 లక్షలు
48. మసాపేటలో అమాజా మసీదు వరకు పైప్‌లైన్ -- రూ.12.50 లక్షలు
49. మసాపేటలో చాన్ బాషా ఇంటి వరకు పైప్‌లైన్ -- రూ.12.75 లక్షలు
50. ఇందిరమ్మ కాలనీలో పైప్‌లైన్ -- రూ.12 లక్షలు
51. మసాపేట ప్రాంతంలోని 2, 31, 34వ వార్డుల్లో 110 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.32 లక్షలు




52. గున్నికుంట్ల రోడ్డులో సాయి ప్రశాంతి హాస్పిటల్ వరకు 200 మి.మీ. హెచ్‌డీపీఈ పైప్‌లైన్ -- రూ.39.50 లక్షలు
53. బోస్ నగర్‌లోని 24, 25వ వార్డుల్లో హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు -- రూ.25.21 లక్షలు
54. తిరుపతి నాయుడు కాలనీలో సీసీ రోడ్డు -- రూ.17 లక్షలు
55. తిరుపతి నాయుడు కాలనీ ప్రవేశ ద్వారం నుంచి చిత్తూరు మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు -- రూ.17 లక్షలు
56. తిరుపతి నాయుడు కాలనీలో సీసీ రోడ్డు -- రూ.26 లక్షలు
57. శివాలయం సర్కిల్ నుంచి మోర్ సూపర్ మార్కెట్ వరకు మధ్య డివైడర్ల నిర్మాణం, సుందరీకరణ -- రూ.25 లక్షలు
58. గునికుంట్ల రోడ్ సర్కిల్ నుంచి రాజధాని హోటల్ వరకు మధ్య డివైడర్ల నిర్మాణం, సుందరీకరణ -- రూ.25 లక్షలు
59. లక్ష్మీపురం రోడ్ నం.2లో సీసీ రోడ్డు -- రూ.24 లక్షలు
60. లక్ష్మీపురం రోడ్ నం.4లో సీసీ రోడ్డు -- రూ.20 లక్షలు
61. లక్ష్మీపురం రోడ్ నం.5లో సీసీ రోడ్డు -- రూ.26 లక్షలు
62. లక్ష్మీపురం రోడ్ నం.5లో సీసీ రోడ్డు -- రూ.20 లక్షలు
63. రాయుడు కాలనీ ప్రవేశం నుంచి బండ్లగడ్డిలోని గంగమ్మ ఇంటి దక్షిణ వైపు వరకు 450 మి.మీ. సీసీ కాలువ -- రూ.20 లక్షలు
64. ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు -- రూ.11 లక్షలు
65. ఇందిరమ్మ కాలనీలో హనీఫా మసీదు నుంచి గంగమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు -- రూ.25 లక్షలు
66. ఇందిరమ్మ కాలనీలో రామాలయం నుంచి లక్ష్మీదేవి ఇంటి వరకు సీసీ రోడ్డు -- రూ.15 లక్షలు
67. ఇందిరమ్మ కాలనీలో గంగా భవాని ఇంటి నుంచి ప్లాట్ నం.32 వరకు సీసీ రోడ్డు -- రూ.9 లక్షలు
68. పూలతోటపల్లిలో సీసీ రోడ్డు -- రూ.20 లక్షలు

**పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత**

ఈ పనుల ద్వారా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్‌కు అనుగుణంగా డివైడర్ల ఏర్పాటు, పట్టణ సుందరీకరణ వంటి కీలక మౌలిక వసతులుఅందుబాటులోకి రానున్నాయి.రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిరంతరం అధికారులతో సమీక్షిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ”రాయచోటి అభివృద్ధికి నిధుల కొరత ఉండకూడదు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని” మంత్రి పేర్కొన్నారు.మంత్రి మండిపల్లి కృషితో రాయచోటి పట్టణ అభివృద్ధిలో ఈ పనులు మరో కీలక మైలురాయిగా నిలిచి భవిష్యత్తులో రాయచోటి అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

## ఇంజనీర్స్ డే వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు.



**కర్నూలు సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ) స్టాఫ్ రిపోర్టర్** లీసా(లైసెన్స్ ఇంజనీర్స్ అర్కెటెక్ట్స్ సర్వేయర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని డిఎస్పీ మహబూబ్ బాష,లీసా అధ్యక్షుడు మురళి ప్రారంభించారు. వైద్య శిబిరంలో,బీపీ,షుగరు, ఈసీజీ,కంటి,దంత పరీక్షలు చేశారు.ఈసందర్భంగా భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య,భారతదేశంలో ఇంజనీరింగ్ రంగ అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తు చేశారు. ఇంజనీర్స్ అందరూ కలిసి కర్నూలు సుందరీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్పీ మహబూబ్ బాష కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సందర్శించి వారికి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంజనీర్స్, జె.సి.ని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈకార్యక్రమంలో మధు సిమెంట్ మార్కెటింగ్ అధినేత ఎద్దుల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు........

పూజలో పాల్గొన్న పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు......



**చాగలమర్రి , సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో వినాయకచవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన పూజారి పవన్ కుమార్ ఆధ్వర్యములో గణనాధుడికి విశేష పూజలు జరిపించారు.ఆర్యవైశ్య యువజన సంఘం పిలుపు మేరకు టీడీపీ పార్టీ పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళల అందరి పై ఉండాలని కోరారు. ఉభయదాతలు వల్లంకొండు మహేంద్ర ధర్మపత్ని ఉషారాణి కుమారులు చేతన్ కుమార్ హర్షవర్ధన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ ధర్మపత్ని శ్రీ లక్ష్మి దంపతులచే ఉభయదారులకు శాలువ కప్పి సత్కరించారు.శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో నిర్వహించిన తంబోల , లక్కిడిప్ ద్వారా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉభయదారుల ఆధ్వర్యములో పూజ అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రి క రాజా గణనాదుడికి విశేష పూజలు.....



**చాగలమర్రి , సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో కూరపాటి విధిలో యూత్ గా ఏర్పడి ఎన్నడు లేని విధంగా చాగలమర్రి క రాజా అనే పేరు గణనాధుడుకి పెట్టీ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ అర్చకత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయం పూజ అనంతరం భక్తులకు టిఫిన్ ఏర్పాటు చేసి మధ్యాహ్నం గణపతి మండపం వద్ద అన్నదానం వైభవంగా నిర్వహించారు.మహిళలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గజ మాల వేసి పూజించారు.ఈ కార్యక్రమంలో (చాగలమర్రి క రాజా ) శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వే గ్రామసభ

**భూ రి సర్వే ప్రక్రియ పై హెబ్బటం గ్రామంలో అవగాహన**

**హద్దులు, సర్వే నంబర్లు, ఖాతాలు సరిచూసుకోవాలని రెవెన్యూ అధికారుల సూచనలు**



**హోళగుంద, సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో రీ-సర్వే ప్రక్రియకు సంబంధించి మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దారు లక్ష్మీరాజు, రీ-సర్వే డిటి ముకుందరావు, విలేజ్ సర్వేయర్, తదితరులు హాజరై గ్రామ ప్రజలకు రీ-సర్వే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీరాజు,రీ సర్వే డిటి ముకుందరావు మాట్లాడుతూ,భూ రీ-సర్వే రైతులకు ఎంతో ఉపయోగకరమైన ప్రక్రియ అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూముల హద్దులు, సర్వే నంబర్లు, ఖాతాలు, విస్తీర్ణం వంటి వివరాలను ఖచ్చితంగా సరిచూసుకోవాలని సూచించారు. రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవడం ద్వారా భవిష్యత్తులో సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. రైతులకు రీ-సర్వే విధానం, కొలతలు ఎలా తీసుకుంటారు, వివరాలు ఎలా నమోదు చేస్తారు అనే అంశాలను వివరిస్తూ స్పష్టత ఇచ్చారు.గ్రామ ప్రజలందరూ గ్రామసభలకు హాజరై తమ హద్దులను స్పష్టంగా తెలుసుకోవాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో వీఆర్ఏలు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నమో నారాయణ రూపంలో దర్శనం ఇచ్చిన న్యూ బిల్డింగ్స్ గణనాధుడు........



**చాగలమర్రి , సెప్టెంబర్ 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో స్థానిక న్యూ బిల్డింగ్స్ కాలనీలో వెలసిన నమో నారాయణ రూపం లో దర్శనం ఇచ్చిన గణ నాధుడు.టీడీపీ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా చాగలమర్రి టౌన్ అధ్యక్షుడు అలాంసా గారి మౌలాలి , 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొని దేవుణ్ణి ఆశీస్సులు మా పై ఎల్లవేళల ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హొళగుందలో ఎస్ ఎం సి ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**29న పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఎన్నికలు..**





**హొళగుంద, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ ఎం సి) సభ్యులు, చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్ పునర్నిర్మాణ ఎన్నికలు ప్రభుత్వ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 15న ఉదయం 10 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశామని,సెప్టెంబర్ 18న మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను సెప్టెంబర్ 25న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు.అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నారు. అత్యంత కీలకమైన ఎస్ ఎం సి సభ్యుల ఎన్నికలు సెప్టెంబర్ 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. అనంతరం అదే రోజు చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు తొలి ఎస్ ఎం సి సమావేశాన్ని నిర్వహించనున్నారు.ఎన్నికల ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటిస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ సూచించారు.

## మాజీ మంత్రి ఆళ్ళ నాని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెల్లం బాలరాజు



**బుట్టాయగూడెం సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):–**ఏలూరు మాజీ ఉపముఖ్యమంత్రి,సీనియర్ రాజకీయ నాయకులు ఆళ్ళ కాశీ కృష్ణ శ్రీనివాస్ (నాని) ఆకస్మిక మృతి పట్ల పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి,సంతాపం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆళ్ళ నాని గారి మరణం అత్యంత దురదృష్టకరమని, ఆయన మరణవార్త వినగానే తన మనస్సును తీవ్రంగా కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.2004 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు దాదాపు 20 సంవత్సరాల పాటు ఆళ్ళ నానితో తనకు రాజకీయ అనుబంధం, స్నేహబంధం కొనసాగిందని, సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను ఆయన స్మరించుకున్నారు.ఆళ్ళ నాని వైయస్సార్సీపీతో పాటు వివిధ రాజకీయ హోదాల్లో ప్రజలకు,పార్టీకి విశేష సేవలందించారని, ఉపముఖ్యమంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించి ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారని ఆయన అన్నారు.ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం శ్రమించారని బాలరాజు పేర్కొన్నారు.ఆళ్ళ నాని రూపంలో ఒక మంచి మిత్రుడిని కోల్పోయానని వ్యక్తిగతంగా ఆయన ఎంతో మంచివారు,మృదుస్వభావి, అజాతశత్రువు. ఆయనతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని, స్నేహాన్ని ఎప్పటికీ మరచిపోలేనని ఆయన మరణం వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదనను కలిగించింది అని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఆళ్ళ నాని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెల్లం బాలరాజు తెలిపారు.

## నల్గొండ జిల్లాలో విషాద ఘటన: గణేశ్ మండపంలో పూజారి ఆకస్మిక మృతి

**నల్గొండ :** వినాయక చవితి వేడుకలు జరుగుతున్న వేళ నల్గొండ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గణపతి పూజ నిర్వహిస్తున్న ఓ పూజారి ఆకస్మికంగా మృతిచెందాడు. పూజ చేసే విషయంలో స్థానికులతో జరిగిన వాగ్వాదం ఈ ఘటనకు దారితీసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన తిరుమలగిరి సాగర్ మండలం చింతలపాలెం గ్రామంలో సోమవారం జరిగింది.వివరాల్లోకి వెళితే, నాగార్జున సాగర్‌కు చెందిన ఉప్పల దత్తు ప్రసాద్ అనే పూజారి వినాయక చవితి సందర్భంగా చింతలపాలెంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన గుండాల రవి, పున్నయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చారు. ముందుగా తమ మండపంలో పూజ చేయాలని పట్టుబట్టడంతో పూజారి దత్తు ప్రసాద్‌తో వారికి వాగ్వాదం జరిగిందిఈ క్రమంలో గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని పూజారికి నచ్చజెప్పి, గుండాల రవికి చెందిన మండపం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజ పూర్తి చేసిన కొద్దిసేపటికే దత్తు ప్రసాద్ అకస్మాత్తుగా స్పృహతప్పి కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను సాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పండుగ రోజున జరిగిన ఈ దురదృష్టకర సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూజారి మృతికి కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలనున్నాయి.

## కేసీఆర్ ఫాం హౌస్ వద్ద దళితులు నిరసన 15 మందిపై కేసులు

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఫాం హౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేయడం ఇటీవల వివాదాస్పదం కావడం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు ఏడుగుర్ని అరెస్ట్ చేశారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాం హౌస్ వద్ద దళితులు నిరసన తెలిపారంటూ శుద్ధి కార్యక్రమం నిర్వహించి వారిని అవమానించారని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేయడంతో సిద్దిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వరదరాజ్ పూర్‌కు చెందిన మాజీ సర్పంచ్, మరో ఆరుగురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. విజయవాడలోని ఓ లాడ్జిలో ఉండగా సోమవారం నాడు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి గజ్వేల్ కు తరలించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా రెండు వారాలపాటు రిమాండ్ విధించారు. రిమాండ్ అనంతరం పోలీసులు బీఆర్ఎస్ నేతలను సిద్దిపేట జైలుకు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎర్రవల్లిలోని ఫాంహౌస్ పరసరాల్లో ఫోరెన్సిక్ ఆధారాలను టీం సేకరించింది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదలైన తరువాత జరిగిన పరిణామాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అనుచిత వ్యాఖ్యలు చేశారని దళిత సంఘాలు ఆరోపించాయి. అందుకు నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ సెల్, దళిత సంఘాలు సెప్టెంబర్ 8న ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడికి పిలుపునిచ్చాయి.

## మాజీ ఎంపీపీ మెరుపుల సరస్వతి తృతీయ వర్ధంతి కార్యక్రమంలో

# పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట** చేతినిండా పని, వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బు ఉన్నప్పటికీ కేవలం ప్రజాసేవ చేయాలనే గొప్ప స్ఫూర్తితోనే సరస్వతమ్మ గారు రాజకీయాల్లోకి వచ్చారు.తమ సొంత కష్టార్జితాన్ని సైతం గ్రామం కోసం, ప్రజల కోసం వెచ్చించిన ఆదర్శవంతమైన కుటుంబం వారిది.ఆమె ఎంతో ప్రేమగల మనిషి. చాలా ఓపిక, సున్నితమైన మనస్తత్వం కలిగిన వ్యక్తి, ఎవరినీ పల్లెత్తు మాట అనేవారు కాదు.ఎంతటి హోదాలో ఉన్నా మనసులో ఉన్నది ఉన్నట్టుగా, గ్రామ సమస్యల మీద అధికారులను, నాయకులను నిక్కచ్చిగా అడిగే స్వభావం ఆమెది.మన నియోజకవర్గంలోనే ప్రభుత్వ నిధులతో నిర్మించిన మొట్టమొదటి ఫంక్షన్ హాల్ సరస్వతమ్మ గారి పట్టుదల, కృషితోనే మంజూరైంది.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు, బూరుపల్లి డబుల్ రోడ్డు, బండ చిలపల్లి రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణం కోసం నిరంతరం శ్రమించారు.పెద్దగా చదువుకోకపోయినా, 22-24 మంది ఎంపీటీసీలు ఉన్న పెద్ద మండలాన్ని రెండు పర్యాయాలు ఎంపీపీగా అత్యంత సమయస్ఫూర్తితో నడిపించారు.కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టాక, సిద్దిపేటలో గెలిచిన మొట్టమొదటి టీఆర్ఎస్ ఎంపీపీ సరస్వతమ్మ.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, పోరాటాల్లో కేసీఆర్ గారి వెన్నంటి నడిచారు. అందుకే కేసీఆర్ కూడా ఆమె అంటే ఎంతో ప్రేమ, గౌరవం ఉండేవి.మహారాష్ట్రలో వ్యాపారపరంగా అత్యంత ముఖ్యమైన పనులున్నా వదులుకుని, భార్యపై మరియు ఊరిపై ఉన్న ప్రేమతో నారాయణ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మూడవ వర్ధంతి సందర్భంగా ఊర్లోని అన్ని కులాల వారి సౌకర్యార్థం సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని విరాళంగా ఇవ్వడం, పేదలకు చీరలు పంచడం గొప్ప విషయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

# అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు.. నానక్ రాంగూడలో భూ వివాదం..



నానక్‌రామ్‌గూడలోని మంత్రీ కాస్మోస్ భవన ప్రాంగణంలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారంటూ మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ తరఫున గచ్చిబౌలి పోలీసులకు పెద్దిరాజు ఫిర్యాదు చేశారు. .కే. చంద్రశేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, గడ్డం రవి తదితరుల పేర్లను పిర్యాదు లో పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలోని సర్వే నంబర్ 130 లో ఉన్న మంత్రీ కాస్మోస్ భవనం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)గా గుర్తింపు పొందిందని, ఈ భవనంలో వివిధ బహుళజాతి సాఫ్ట్‌వేర్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఫిర్యాదుదారుడు తెలిపారు.సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారని ఆరోపణ ఉదయం సుమారు 8.40 గంటల సమయంలో మురళీధర్ రెడ్డి, గడ్డం రవి నేతృత్వంలోని కొందరు వ్యక్తులు సౌత్‌వెస్ట్ కార్నర్ గేట్ నుంచి ప్రాంగణంలోకి ప్రవేశించారని తెలిపారు. గేట్‌కు ఉన్న తాళం పగులగొట్టి, అక్కడి కొన్ని నిర్మాణాలను ధ్వంసం చేసి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందిని తోసివేసి, తమ కార్యకలాపాలకు అడ్డొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం ఘటన భవనంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిందని తెలిపారు.ఫైర్ ఎమర్జెన్సీ మార్గానికి ఆటంకం ఏర్పడే ప్రమాదంభవనం దక్షిణ భాగంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్, వ్యర్థాల నిర్వహణ షెడ్ ఉన్నాయని ఫిర్యాదులో తెలిపారు. సౌత్‌వెస్ట్ కార్నర్ ప్రాంతం నీటి ట్యాంకర్లు, చెత్త సేకరణ వాహనాలతో పాటు అత్యవసర సమయంలో ఫైర్ ఇంజిన్ రాకపోకలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ మార్గాన్ని ఆక్రమిస్తే భవనంలోని ఐటీ సంస్థల కార్యకలాపాలకు, అత్యవసర సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియోలు, ఫొటోలను పెన్‌డ్రైవ్‌లో పోలీసులకు అందజేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవనానికి భద్రత కల్పించడంతో పాటు ఐటీ సంస్థల కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ పోలీసులను కోరింది. ఈ మేరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు పాటు డీజీపీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మాదాపూర్ డీసీపీ, గచ్చిబౌలి ఏసీపీకి కూడా ఫిర్యాదు ప్రతులను పంపినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే.



కామ్రేడ్ జోగినిపల్లి ఆనందరావు స్మారక స్తూపానికి మనువాడ గ్రామంలో,నివాళులర్పించడం జరిగింది. పోరాటంలో పాల్గొనని మతోన్మాదులకు మాట్లాడే అర్హత లేదు.విలీనం దినోత్సవంగా జరుపుకోవాలి.సెప్టెంబర్ 17 చరిత్ర, దాని ప్రాధాన్యత. తెలంగాణలో 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు ఐదేళ్లపాటు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగింది. ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పోరాటం అది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం ప్రజల మధ్య మత ఘర్షణగా చిత్రీకరించింది. బిజెపి, ఆర్ఎస్ఎస్,సెప్టెంబర్ 17న ప్రాధాన్యతను వక్రీకరించి ముస్లింల నుంచి హిందువుల విమోచనం దినంగా దుష్ప్రచారం చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ప్రాధాన్యతను యువత ముందు ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి బ్రిటిష్ ఇండియాకు వెలుపల 565 సంస్థలు ఉన్నాయి. వీటిలో అతిపెద్ద రాజ్యం హైదరాబాద్ సంస్థానం. నిజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలిస్తున్నాడు. తెలంగాణతో పాటు, ప్రస్తుత కర్ణాటక, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలు ఆనాడు హైదరాబాద్ రాజ్యంలో భాగంగా ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగింది సాయుధ రైతాంగ పోరాటం. గ్రామాల్లో భూస్వాములు, జమిందార్లు, దేశముఖ్, జాగిర్ దారులు,దోపిడీఅణిచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటమిది.ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ ప్రజలంతా భూస్వాములకు వెట్టి చాకిరి చేసే పరిస్థితి, భూస్వాముల భూమి దున్నిన తర్వాతనే సొంత భూమి సాగు చేసుకునే పరిస్థితి, అనుకూల సమయంలో భూస్వాముల భూమి దున్ని, విత్తనాలు వేసి ,నాట్లు నాటి ,ఆ తర్వాత తమ భూమిలో అడుగు పెట్టాలి అప్పటికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండేవి కావు ఫలితంగా తమ భూమిలో తగినంత పంట ఉండేది కాదు. తము కట్టవలసిన పన్నులు పోగా తినడానికి మిగిలేది కాదు. భూస్వామికి అప్పుల పాలయ్యేవారు. దీనితో వెట్టి చాకిరి చేయవలసింది వచ్చేది. కమ్మరి, కుమ్మరి, మేదరి వంటి వృత్తిదారులు తమ ఉత్పత్తులు ఉచితంగా ఇవ్వాలి. గొర్రెలు, మేకలు వంటివి కూడా ఉచితంగా ఇవ్వవలసిందే. మరోవైపు ప్రభుత్వానికి గొర్రెలు, మేకలు, బర్రెలు, ఎడ్లు అన్న తేడా లేకుండా అన్నింటికీ పన్నులు చెల్లించే పరిస్థితి దాపురించింది ఆ రోజుల్లో. ఇలా ఎట్టి చాకిరికి జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగపోరాటాన్ని ఈరోజు అధికారంలో ఉన్న కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం హిందువుల ముస్లింల పంచాయతీగా చిత్రీకరించి అధికార రాజకీయ లబ్ధి కోసం ప్రజలను, యువతను పక్కదారి పట్టిస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటుంది.ఈ కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం మానువాడ గ్రామంలో కామ్రేడ్ జోగినిపల్లి ఆనందరావు స్మారక స్తూపాన్ని స్మరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యురాలు జవాజీ విమల, ఏ గ మాటి ఎల్లారెడ్డి, సిపిఎం పార్టీ,జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, పార్టీ నాయకులు మామిండ్ల పరశురాములు, మాన్వాడ గ్రామ కార్మికులు, తిరుపతి, కనకయ్య, రెడ్డి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు...



**తిరుపతి :** అఖిలాండ బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుపతి ఆర్టీసీ ప్రాంగణంలోని ఏడుకొండలు బస్ స్టేషన్‌లో ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి కె. శ్రీనివాస రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పుణ్య దంపతులకు నూతన వస్త్రాలు అందజేత:ఆనవాయితీగా వస్తున్న సంప్రదా యాన్ని పాటిస్తూ... బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిసారిగా తిరుమలేశుని దర్శనం కోసం బస్సు ఎక్కిన ముగ్గురు పుణ్య దంపతులకు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాస రావు స్వయంగా నూతన వస్త్రాలు అందజేసి, స్వామివారి కృపతో వారి ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు జెండా ఊపి తిరుమల కు వెళ్లే బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆవుల ప్రభాకర్ బి ఎస్ బాబు తో పాటు జిల్లా నాయకులు మస్తాన్ రఘు, నాయక్ మోహన్ నరసింహులు రాంబాబు శివకుమార్ దేవరాజులు పరమానందం మనోహర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,